ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 3 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 12 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

కేసీఆర్, బండి సంజయ్‌పై పొన్నం ప్రభాకర్ ఫైర్..

• 2లో

కేసీఆర్ పదేళ్ల విధ్వంసం పాలనను ప్రజలు మరువలేదు

ప్రజలు ఇప్పుడు నిన్ను నమ్మి స్థితిలో లేరు
రూ.1500 కోట్ల ప్రజల సొమ్ము పార్టీ ఫండ్ పేరుతో మీ ఖాతాలో ఉంది
అందులోంచి కనీసం రూ100 కోట్లయినా బాధిత రైతులకు పంచు
నీది కపట ప్రేమ కాదని తేలిపోతది
ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ ధ్వజం

హైదరాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)
కేసీఆర్.. నీ పోరంబోకు మాటలు ఇకనైనా ఆపు.. లేదంటే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరిస్తారు.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. మొన్నటికి మొన్న ఓటమి పాలైనా నీకు బుద్ధి రాలేదా.. అని ప్రశ్నించారు. ప్రజలు ఇప్పుడే నిన్ను నమ్మి స్థితిలో లేరని వ్యాఖ్యానించారు. రూ.1500 కోట్ల ప్రజల సొమ్ము పార్టీ ఫండ్ పేరుతో మీ ఖాతాలో ఉందని గుర్తు చేస్తూ.. అందులోంచి కనీసం రూ.100 కోట్లయినా బాధిత రైతులకు పంచిపెడితే నీది కపట ప్రేమ కాదని తేలిపోతది.. అని రేవంత్ చురకలంటించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో నిర్వహించే జనజాతర సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్? రెడ్డి పర్యవేక్షించారు. సీఎం తో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేసీఆర్? పదేళ్ల విధ్వంసం పాలనను ప్రజలు మరువలేద అన్నారు. ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ

➢ మిగతా 2లో..



ఎకరానికి 25 వేలు ఇవ్వండి

పంటలు ఎండి నష్టపోయిన రైతును ఆదుకోవాలి.. ఈసీ అనుమతితో రుణమాఫీ చేయాలి
యాసంగి వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలి.. రైతు సమస్యలపై సీఎస్‌కు బీఆర్ఎస్ వినతి
కక్ష సాధింపు ధోరణిలో ప్రభుత్వం.. కేసీఆర్ సీఎంగా ఉంటే ఎకరమూ ఎండేది కాదు: జగదీశ్‌రెడ్డి
రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ.. సీఎస్ శాంతికుమారికి వినతిపత్రం

హైదరాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)
కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే రాష్ట్రంలో ఎకరం పంట కూడా ఎండనిచ్చేవారు కాదని మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతాంగం పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని రైతుల రుణాలను మాఫీ చేయాలని, తాము ఇందులో ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టంచేశారు. మంగళవారం ఆయన తెలంగాణభవన్‌లో మాజీ మంత్రు లు గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి,

➢ మిగతా 2లో..

పసుపు బోర్డు ఎక్కడ?

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

నిజామాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)
పదే పదే పసుపు బోర్డుపై మాట్లాడుతున్న ఎంపీ అరవింద్ పసుపు బోర్డు అసలు హైదరాబాద్ లోనా, నిజామాబాద్ లో ఏర్పాటు చేస్తావా పసుపు బోర్డు ఎక్కడ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్ర మోడీ పసుపు బోర్డుకు జీవో ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో విది విధానాలు

➢ మిగతా 2లో..

సింగరేణి నయా రికార్డ్

70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి..

హైదరాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)
సింగరేణి రికార్డుల మీద రికార్డులను సృష్టిస్తున్నది. పాత రికార్డులను తిరగరాస్తూ.. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలో నయా రికార్డును సొంతం చేసుకున్నది. ఈ ఒక్క సంవత్సరంలోనే 70.02 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిన సంస్థ..69.80 మిలియన్ టన్నుల బొగ్గును రవాణా చేసింది.
2022-23లో 67.14 మిలియన్ టన్నులు, 2021-22లో 65.02 మిలియన్ టన్ను లు, 2020-21లో 50.58 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. అలాగే రవాణలోనూ 2019-20లో 62.45 మిలియన్ టన్నులు కాగా, 2020-21లో 48.51 మిలియన్ టన్నులు, 2021-22లో 65.53 మిలియన్ టన్నులు, 2022-23లో 66.69 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేసింది.

అవి బయటపెడితే తట్టుకోలేరు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి వార్నింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)
బీఆర్ఎస్ నేతలందరి చిట్టాలు తన వద్ద ఉన్నాయని అవి బయటపెడితే తట్టుకోలేరని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను వీడటం కొంత బాధగానే ఉందని, కేసీఆర్‌పై నాకు గౌరవం ఉందని, ప్రత్యేకంగా కేసీఆర్‌పై నేను ఎలాంటి విమర్శలు చేయదలుచుకోలేదన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారణంగానే పార్టీ భ్రష్టు పట్టిపోయిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ చెవిలో దూరి తప్పుడు సమాచారం ఇస్తూ,

➢ మిగతా 2లో..

నిప్పులు కక్కుతున్న భానుడు

నిర్మల్‌లో 43.50 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలు దాటిన ఎండలు

హైదరాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)
'రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలు ఉంటాయి' అని చెప్తుంటారు. అంటే.. మే చివరివారంలో లేదా జూన్ మొదటివారంలో ఇలా జరుగుతుంటుంది. కానీ, ఈ సారి ఏప్రిల్‌లో తొలినాళ్లలోనే భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా నర్సాపూర్‌లో అత్యధికంగా 43.5 డిగ్రీ సెంటీగ్రేడ్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

➢ మిగతా 2లో..

పలు రాష్ట్రాల్లో ప్రత్యేక పరిశీలనాధికారుల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్) లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తప్పుడు వార్తల వ్యాప్తిని అరికట్టేందుకు, వివిధ రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ప్రత్యేక ఎన్నికల పరిశీలకులను నియమించింది. ఈ స్థానాల్లో మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఈసీ ప్రకటించింది. వారు వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తారు. ఎన్నికల్లో నగదు తరలింపు, అధికార దుర్వినియోగం, తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడంపై ప్రత్యేక అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ఈసీ తెలియజేసింది. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్‌లో %జా% జనరల్, పోలీసు విభాగాల నుంచి ప్రత్యేక ఇన్‌స్పెక్టర్లను ఈసీ నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఒడిశాలో ఒకేసారి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న చోట్ల అధికారులను నియమించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

भारत निर्वाचन आयोग ELECTION COMMISSION OF INDIA

కేసీఆర్ పదేళ్ల విధ్వంసం పాలనను

ప్రజలు మరువలేదు

రాష్ట్రం కాంగ్రెస్? పార్టీకి ఎంతో ప్రత్యేకమని అన్నారు.

జాతీయ మేనిఫెస్టో ప్రకటనకు తెలంగాణను ఎంచుకున్నందుకు ఏఐసీసీ అధినాయకత్వానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్? పార్టీకి ఎంతో ప్రత్యేకమని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కల సాకారమైంది సోనియాగాంధీ వల్లేనని పేర్కొన్నారు. ఈనెల 6న ఇక్కడే జాతీయ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తామని రేవంత్? రెడ్డి తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్? గాంధీ, ప్రియాంక గాంధీ వంటి ముఖ్య నేతలంతా వస్తారని వెల్లడించారు. జాతీయ మేనిఫెస్టో ప్రకటనకు తెలంగాణను ఎంచుకున్నందుకు ఏఐసీసీ అధినాయకత్వానికి సీఎం రేవంత్? రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

రాష్ట్ర నలుమూలల నుంచి లక్షల మంది ఈ సభకు తరలి రావాలని సీఎం పిలుపునిచ్చారు.గతంలో ఆరు గ్యారంటీలను తుక్కుగూడ సభలోనే ఇచ్చామని గుర్తు చేశారు. ఆరు హామీల్లో ఐదింటిని ఇప్పటికే అమలు చేసి చూపించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, సిలిండర్?, 200 యూనిట్ల ఉచిత విద్యుత్? అమలు వంటివి ప్రవేశపెట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది కాంగ్రెస్? పార్టీయేనని కొనియాడారు. మహిళా విభాగానికి సంబంధించిన ఏర్పాట్లను సీతక్క, కొండా సురేఖ దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా పదేళ్ల కేసీఆర్? పాలనపై నిప్పులు చెరిగారు. కేసీఆర్? పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సీఎం రేవంత్? ధ్వజమెత్తారు. కేసీఆర్? ఇప్పటికైనా పొలంబాట పట్టడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదేళ్ల తర్వాతనైనా రైతులు, వ్యవసాయం ఆయనకు గుర్తుకు వచ్చినందుకు సంతోషకరమైన విషయం అని ఎద్దేవా చేశారు. అధికారం పోయాక, బిడ్డ జైలుకు వెళ్లాక కేసీఆర్?కు ప్రజలు గుర్తుకు వచ్చారన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్?కు వానకాలం ఎప్పుడు వచ్చేది తెలియదా.. అంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ జనజాతర ఏర్పాట్లను పరిశీలించిన రేవంత్

తుక్కుగూడలో ఈ నెల ఆరున జరిగే జనజాతర ఏర్పాట్లను స్వయంగా రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సభకు ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. అదే రోజున జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయనున్నారు. ఈ సభ వేదికగా పార్టీలోకి భారీగా చేరికలు ఉండనున్నాయి. సుమారుగా పది లక్షల మందితో సభ నిర్వహించాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. జనసమీకరణ ఏర్పాట్లలో కాంగ్రెస్ నేతలున్నారు. . తుక్కుగూడ సభలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ 5 గ్యారంటీలను ప్రకటించనుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్ బరిలోకి దిగుతుంది.

అవి బయటపెడితే

తట్టుకోలేరు

ఇతరులపై లేనిపోని చాడీలు చెప్పి నేతలను కేసీఆర్ కు దూరం చేశారని కడియం శ్రీహరి అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వల్లనే పార్టీ ఓడిపోయిందని కూడా అన్నారు. ఇదే అభిప్రాయం తనలో మాత్రమే కాదని అనేక మంది నేతల్లో ఉందని, కావాలంటే ఎవరైనా ఆయన వ్యవహారశైలిపై అంతర్గతంగా నేతలను విచారించవచ్చని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారానని అన్నారు. ఎర్రబెల్లి నోరు అదుపులో పెట్టుకో..

మనవరాలి వయసున్న అమ్మాయి చేతిలో ఓటమి పాలయిన ఎర్రబెల్లి దయాకర్ రావు తనను విమర్శించే స్థాయిలేదన్నారు. తన నిజాయితీ అందరికీ తెలుసునని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఎందరో పార్టీలు మారినా తననే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని కడియం శ్రీహరి ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల అందరి చరిత్ర తన వద్ద ఉందని, తనకు ఒక్క రూపాయి బీఆర్ఎస్ ఇచ్చినట్లు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

బీజేపీని అడ్డుకునే శక్తి కాంగ్రెస్‌కే ఉంది%్ా

%బీజేపీని అడ్డుకునే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు కడియం శ్రీహరి. బీజేపీ.. సీబీఐ, ఈడీలను ప్రయోగించి నేతలను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. బీజేపీలో చేరితే పునీతులవుతారని, కాంగ్రెస్‌లో చేరితే విమర్శలు చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ నాలుగు వందల సీట్లలో గెలిస్తే వారు రాజ్యాంగాన్నే మార్చేస్తారని, రిజర్వేషన్లను ఎత్తేసే ప్రమాదం ఉందని కడియం పేర్కొన్నారు. ఇలాంటి నేపథ్యంలో బీజేపీ అప్రజాస్వామిక పద్ధతులను అడ్డుకోవాల్సి అవసరముందని బీజేపీని అడ్డుకునే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ఎన్నికల్లో నన్ను గెలిపించిన విధంగానే, కావ్యను కూడా గెలిపించాలని కోరారు.

ఎకరానికి 25 వేలు ఇవ్వండి

కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల సుమన్‌తో కలిసి మీడియాతో మాటాడుతూ.. గత 15 రోజులుగా బీఆర్ఎస్ పార్టీ పొలాలకు వెళ్లి, పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, అనుభవ రాహిత్యంతో రైతులు సంక్షోభంలోకి వెళ్లారని ఆందోళన వ్యక్తంచేశారు. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ హయంలో చెక్‌డ్యామ్‌లు నిర్మించి కాళేశ్వరం నీళ్లను అలందించామని వివరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఒక ఎకరం కూడా ఎండనిచ్చేవారు కాదని పేర్కొన్నారు. కరీంనగర్‌కు కేసీఆర్ వస్తున్నారని తెలిసి గాయత్రి పంప్ ద్వారా నీళ్లను లిఫ్ట్ చేసి కాలువలకు వదిలారని పేర్కొన్నారు.

రేవంత్‌కు రైతుల సోయి లేదు

రేవంత్‌రెడ్డికి రైతులు ఉన్నారన్న సోయి కూడా లేదని జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. ఢిల్లీకి డబ్బులు పంపించడంపైనే దృష్టి పెడుతున్నారని, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రతిదానికీ నోరు పారేసుకోని కేసీఆర్‌పై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారని, భట్టి విక్రమారకు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రైతుల గురించి తెలియదని విమర్శించారు. పత్రికలకు లీక్‌లు ఇచ్చి పెద్దగా రాయించి బతుకుదామని అనుకుంటున్నారని, తెలంగాణ రాక ముందు ఇంతకంటే ఎకువ కుట్రలు చేశారని దుయ్యబట్టారు. సాగునీరు, తాగునీరు ఎలా ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతుబంధు డబ్బులు అందక రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద నుంచి తీసుకోవాల్సి వస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ సీఎంగా ఉంటే ఇంత బాధ ఉండేదికాదని రైతులు చెప్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మారిన 100 రోజుల్లోనే 2014 కంటే ముందటి పరిస్థితులు వచ్చాయని జగదీశ్‌రెడ్డి విమర్శించారు.

సీఎస్‌కు వినతిపత్రం

రాష్ట్రంలో రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం అందజేసింది. రాష్ట్రంలో రైతులను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుబంధు కింద ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని, రూ.రెండు లక్షల రుణమాఫీ వెం టనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రూ.500 బోనస్ చెల్లించి, ధాన్యం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని, తక్షణం కాలువలు, చెరువుల కింద ఉన్న పంటలకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంగళవారం సచివాలయంలో సీఎస్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు జీ జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, మాజీ స్పీకర్ ఎస్ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు విఠల్, శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేశ్‌రెడ్డి ఉన్నారు.

పసుపు బోర్డు ఎక్కడ?

తెలియజేయలేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ%్ా% ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భారీ మెజారిటీతో గెలుస్తామనే నమ్మకం కలిగిందని కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేని బిజెపి ప్రభుత్వమని తెలిపారు. సంవ త్సరానికి రెండు కోట్ల ఉద్యోగలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. తమ పార్టీ జాతీయ పార్టీ, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా బిఆర్ఎస్ వైఫల్యం చెందటంతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. బిజెపి పార్టీ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడం దారుణమన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనం తెచ్చి ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో రూ15 లక్షల రూపాయిలు వేస్తామని చెప్పిన నాయకులు ఇప్పటి వరకు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.

ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలను త్వరలో తెరిపిస్తాం%్ా

%జాతీయ స్థాయిలో మార్పు రావాలని రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం దేశాన్ని ప్రైవేట్ పరం చేసిందని, రైల్వేలు, రోడ్లు ప్రైవేటీకరణ చేసిందని ఆయన విరుచుకుపడ్డారు. 2001లో చంద్రబాబు షుగర్ ఫ్యాక్టరీలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మితే, 2015 కవిత ఉన్న చక్కెర ఫ్యాక్టరీలు మూసి వేయించిందని ధ్వజమెత్తారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా త్వరలోనే ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి రాగానే పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో బోధన్, మెట్ పల్లీ షుగర్ ఫ్యాక్టరీలు సందర్శించడం జరిగిందన్నారు. 2025 చివరి నాటికి మూత పడిన చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్ఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. 2015 సంవత్సరంలో ఎంపీ హోదాలో ఉన్న కవిత రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడిందని ఆరోపించారు. 2019లో రైతులకు పసుపు బోర్డు తీసుకువస్తానని నమ్మించి బాండ్ పేపర్ ఇచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ఎంపీ అరవింద్ గెలిచాడన్నారు. నిజామాబాద్ కూడా స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని, విద్య వైద్య ఉపాధి పరంగా మెరుగైన వసతులు కల్పించేలా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశం లో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటె డ్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వేణు రాజ్, రత్నాకర్, అంతిరెడ్డీ రాజారెడ్డి, అవెజ్ పాల్గొన్నారు.

చిన్నాన్నను చంపిన హంతకుడిని గెలువ నివ్వను -షర్మిల

అమరావతి : చిన్నాన్న వివేకాను హత్య చేసిన హంతకుడు గెలువకూడదనే తాను కడప లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నానని పిసిసి ఎపి చీఫ్ షర్మిల అన్నారు. కడపలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్ పై సంచలన ఆరోపణలు చేశారు. చిన్నాన్న వైఎస్ వివేకానందాను హత్య చేయించిన వాళ్లను జగన్ వెనకేసుకొస్తున్నారని, హంతకులను కాపాడుతున్నారని ఆరోపించారు. వివేకాను చంపించిన అవినాష్ కు జగన్ టికెట్ ఇవ్వడం తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో వివేకా హత్యను వైసీపీ రాజకీయం కోసం వాడుకుందని, విమర్శించారు.నేను కడప ఎంపీగా నిలబాలనేది వివేకా చివరి కోరికను నెరవేర్చడానికే కడప ఎంపీగా పోటీలో దిగుతున్నానని స్పష్టం చేశారు. హంతకుడు అవినాష్‌ను ఎంపీ కానివ్వకపోవడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ తరఫున కడప ఎంపీగా పోటీ చేస్తున్నానని ప్రకటించారు. ' ఈ నిర్ణయం సులువైంది కాదని నాకు తెలుసు. కుటుంబం నిలువునా చీలుతుందని తెలిసినా కూడా ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించారు. నా అనుకున్న వాళ్లను జగనన్న నాశనం చేశారని, జగనన్న హత్యా రాజకీయాలను ప్రోత్సహించారని మండిపడ్డారు.

నిప్పులు కక్కుతున్న భానుడు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. అతి తక్కువగా వరంగల్ జిల్లాలో 40.6 డిగ్రీలుగా నమోదైంది. ఈ లెక్కన అన్ని జిల్లాలు ఆరెంజ్ అలర్ట్ జోన్‌లో ఉన్నాయి. వాస్తవానికి గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలోని 10 జిల్లాల్లోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. ఈసారి మాత్రం అన్ని జిల్లాలు భానుడి ప్రతాపంతో భగ్గుమంటున్నాయి.

నిర్మల్ జిల్లాలో నిరుడు ఏప్రిల్ 2న అత్యధికంగా 41.6 డిగ్రీలు నమోదైతే.. ఈసారి ఏకంగా 2 డిగ్రీలు పెరిగింది. జగిత్యాల జిల్లాలో 3.5 డిగ్రీలు అధికంగా నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ అత్యధికంగా కుత్బుల్లాపూర్‌లో 42.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది.

గతేడాది ఇదే సమయానికి గ్రేటర్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 38.3 డిగ్రీలు మాత్రమే. అంటే 3.8 డిగ్రీల వ్యత్యాసం నమోదైంది. మరోవైపు బుధవారం నుంచి రాష్ట్రంలో వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని భారత వాతావరణశాఖ గతంలోనే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వృద్ధులు, చిన్న పిల్లలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటికి వెళ్లకపోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

కేసీఆర్, బండి సంజయ్‌పై పొన్నం ప్రభాకర్ ఫైర్..

హుస్నాబాద్ : మాజీ సీఎం కేసీఆర్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ లపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇవాళ హుస్నాబాద్ పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీగా ఐదు సంవత్సరాలు ఉండి ప్రజా సమస్యలు పట్టించుకోని బండి సంజయ్‌కి, నాలుగు నెలల పాటు ఉలుకు పలుకు లేకుండా ఇప్పుడు పొలాల బాట పట్టిన కేసిఆర్ ఈరోజు రైతుల దగ్గర ముసలి కన్నీరు కారుస్తూ డ్రామాలకు తెరలేపారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేసీఆర్, బండి సంజయ్ ఇద్దరూ కూడా ఇక్కడ దీక్ష చేసే బదులు ఢిల్లీ వెళ్లి రాష్ట్రంలోని రైతులకు ఇబ్బంది కలగకుండా నరేంద్ర మోడీ దగ్గర దీక్ష చేయాలని హితవు పలికారు. విభజన హామీలు అమలు చేయని, తెలంగాణ విభజనను వ్యతిరేకించిన నరేంద్ర మోడీ దగ్గర ధర్నా చేసి కేంద్రం దగ్గర నిధులు తీసుకురావాలన్నారు.

ఎన్నికల్లో ఓట్ల కోసం మొన్నటి దాకా రాముడు ఫోటో పెట్టుకుని నరేంద్ర మోడీ ఫోటో బండ్ చేశారని ఎద్దేవా చేశారు. ఈ రోజు రైతుల దగ్గర ముసలి కన్నీరు కారుస్తున్న మీరు కల్లాల దగ్గర రైతులు కన్నీరు పెట్టుకున్నప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగితే సలహాలు ఇవ్వని కేసీఆర్ ఈ రోజు పొలాల బాట పట్టారని మరి నాలుగు నెలలు ఏం చేశారని అన్నారు.

వర్షాలు పడకపోతే కాంగ్రెస్‌ను విమర్శిస్తున్న మీరు రైతులను రాజకీయం కోసమే వినియోగించుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వంలో ప్రధానమంత్రి దగ్గర ప్రకృతి వైపరీత్యం సహకారం తీసుకురావడానికి కేంద్రంపై ఒత్తిడి తేవడానికి మేం సిద్ధంగా ఉన్నాం రండి అని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో వర్షాలు పడలేదు కాబట్టి నీటి ఎద్దడి ఎదురైందని తెలిపారు. దీనికి తోడు భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. కాని కాంగ్రెస్ వల్లే కరువు వచ్చింది అంటున్న వ్యక్తులకు కనీస జ్ఞానం కూడా లేకుండా పోయిందని విమర్శించారు.

ప్రభుత్వ నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే పంట నష్టానికి కారణం

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)

కరువును నివారించే ప్రయత్నలు ప్రభుత్వం చేయడం లేదు. దొంగలు పడ్డాక అరు నెళ్లకు కుక్కులు మోరిగిన చందంగా ఉంది సర్కారు తీరు. కె అర్ ఎం బి నీ కేంద్రానికి అప్పగింతను కేసీఆర్ నిలదీసినాక ప్రభుత్వం కళ్లు తెరిచింది. కేసీఆర్ పొలం బాట పట్టకే సర్కారు పంటల విషయంలో కళు ళ తెరిచింది. బి అర్ ఎస్ పోరాటాల వల్ల రైతులకు కొంత ఊరట లభించింది అని వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు 25 వెల నష్ట పరిహారం ఇవ్వాలి. వంద రోజుల్లో చేస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలి. ఎలక్షన్ కోడ్ ఉందని ఉత్తమ్ చావు కబురు చల్లగా చెప్పారు. రైతులను దగా చేసింది కాంగ్రెస్. వంద రోజుల తరువాతే కోడ్ వచ్చింది. పంటలకు ఇస్తామన్న బోనస్ యసంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాలి. ఎకరాకు 15 వెలు రైతులకు, కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలి. అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ అన్యాయం.ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలి. బి అర్ ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా మదెప్పుడు రైతు పక్షమే అని రైతుల పక్షాన కేసీఆర్ మాట్లాడితే కాంగ్రెస్ నేతలు ముప్పేట దాడికి దిగుతున్నరు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చింది. కూడవెల్లి వాగులోకి తక్షణమే నీళ్ళు విడుదల చేయాలి. కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా ఎండలే కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎండుతున్నాయి. నీళ్ళు ఉండగా ఇవ్వకుండా పంటలు ఎండభేడుతున్నారు. 24 గంటల్లో కూడవెల్లికి నీళ్ళు ఇవ్వక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. మల్లన్నసాగర్ ను ముట్టడిస్తాము. బట్టి ఒట్టి మాటలు కట్టిపెట్టలి. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వండి. తక్షణమే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి.ముఖ్యమంత్రి బోగస్ మాటలు మాట్లాడుతున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మమ్మల్ని విమర్శించే హక్కు లేదు. దొడ్డిదారిన అధికారంలో కు వచ్చిన కాంగ్రెస్ హామీల అమలును విస్మరించింది. కాంగ్రెస్ హమిల విషయంలో ఎలాంటి చర్చకైనా నేను సిద్ధం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏవరు వచ్చిన సరే. పంటలు ఎండుతుంటే వికృత ఆనందం పొందుతున్నది కాంగ్రెస్ కాంగ్రెస్ వచ్చాక నిల్లు తగ్గి రరైతుల్లో కన్నీళ్లు పెరిగినయి. దాదాపు 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు రైతుల ఆత్మహత్యల ఫై కూడా జోకులు వేస్తున్నారు. విపక్ష నాయకుల ఇళ్లలోకి వెళ్లి పార్టీలో చేర్చుకునే శ్రద్ద రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదు. ఇప్పటికైన ప్రభుత్వం రాజకీయాలు మాని రైతుల్ను ఆదుకోవాలి. రైతులకు మేలు చేస్తే మేము అడ్డుకొం మీలాగా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయం అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రాధాకృష్ణ శర్మ సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు భిఆర్ఎస్ నాయకులు వంగ నాగిరెడ్డి పోచబోయిన శ్రీహరి యాదవ్ భీమసేన తదితర నాయకులు పాల్గొన్నారు

బిజెపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్‌హాల్ లో ఖమ్మం నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలతో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు సాయి గణేష్ ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపి తాండ్ర వినోద రావు గెలుపు కోసం శ్రమించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా, జనం రద్దీగా ఉండే ప్రదేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించాలని కోరారు. బిజెపి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయోజనాల కోసం ఆ నిధులను వినియోగించుకుంటుందని అన్నారు.

అదే ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థిగా బిజెపిని గెలిపిస్తే ఆ నిధులను జిల్లా ప్రజలకు ఉపయోగించవచ్చని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఖమ్మం జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు సుమారు 1200 కోట్ల వరకు నిధులను కేటాయించిందని, వాటిలో ముఖ్యంగా ఖమ్మం నుండి హైదరాబాద్ విజయవాడ వంటి మహానగరాలకు నేషనల్ హైవే లను ప్రకటించిందన్నారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ ఎప్పుడు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటుందని దానికి నిదర్శనమే వెలుగుమట్ల స్థల బాధితులు తరఫున బిజెపి పోరాడి వారికి స్థలాలు కేటాయించిందని అన్నారు. అదేవిధంగా గొల్లపాడు లో స్థలాలు కోల్పోయిన బాధితులకు కూడా బిజెపి అండగా ఉండి వారికి వేరొక చోట స్థలాలను కేటాయించే వరకు పోరాడిందని అన్నారు. ఇవే కాకుండా సుమారు 25 ఏళ్ల క్రితం ఖమ్మం రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని ఆ తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి దానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 20 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించిందని వాటిని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని తెలిపారు. కరోనా వచ్చిన నాటి నుండి పేదలకు అందే రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, మరో రెండేళ్లపాటు అంటే ఆరేళ్లపాటు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని , 400 సీట్లు వస్తాయని ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. అయితే ఆ 400 సీట్లలో ఖమ్మం కూడా ఉండాలని దానికి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ 45 రోజులపాటు శ్రమించి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు పనిచేస్తే బిజెపి ఖమ్మం జిల్లా సీట్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా లో పుట్టిన బిడ్డగా ఇక్కడ సమస్యలు పూర్తిగా తనకు తెలుసని తను ఎంపీగా గెలిపిస్తే పెద్ద ఎత్తున నిధులు ఖమ్మం కు తీసుకొని వస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లా బిజెపి నుండి ఒక్క అవకాశం అనే నినాదంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు.

తను ఎంపీగా గెలిస్తే తను మాత్రమే గెలిచినట్లు కాదని జిల్లాలో ఉన్న ప్రజలంతా ఎంపీగా గెలిచినట్లేనని అన్నారు. ఎన్నికలకు సమయభావం తక్కువగా ఉందని శక్తి కేంద్రాల ఇన్చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి అందిస్తున్న పథకాల గురించి వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ ,పార్లమెంట్ ప్రభారీ నంబూరి రామలింగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,దొంగల సత్య నారాయణ మరియు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులను పంపించి ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే పెద్ది

వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 2 అక్షరం న్యూస్/ జిల్లాలోని పలు గ్రామాల్లో ఇటీవల పంట నష్టపోయిన వారికి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని, అన్ని పంటలకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యని జిల్లా ప్రతినిధులతో, రైతులతో కలిసి వినతి పత్రాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే లిపెద్ది సుదర్శన్ రెడ్డి అందచేయడం జరిగింది.

బిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ...బి

- వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాల్లో పంటలకు సరిపడా సాగు నీరందక ఎండిపోతున్నాయి.
- చేతికొచ్చే దశలో పంటలు నష్టపోవడం రైతాంగానికి ఆందోళన కలిగిస్తున్నది.
- వెంటనే గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారుల బృందాలను నియమించి, యుద్ధ ప్రాతిపదికన నివేదికలు తెప్పించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
- గ్రామాల వారీగా వచ్చిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.
- డిబిఎమ్ 38, 40, 48 కాలువల ద్వారా సరిపడా సాగునీరు కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇవ్వలేదు.. అదేవిధంగా రామప్ప - పాకాల, రంగాయ చెరువుల ప్రాజెక్టుల ద్వారా కూడా సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదు.
- తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ జిల్లాలో యాసంగి పంట కాలం ఆలస్యంగా ప్రారంభం కావడం వల్ల రాబోయే 45 రోజుల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. కావున దయచేసి మరో 45 రోజుల వరకు పంటలకు సాగునీటి అవసరం ఉందనే విషయాన్ని గమనించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది.
- అలాగే ప్రస్తుతం వరి పంటకు మద్దతు ధర 2183/-, మొక్కజొన్న మద్దతు ధర 1870/- లతో పాటు వివిధ పంటల మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.
- ఖరీఫ్ నుంచే ఈ బోనస్ చెల్లింపు ను అమలు చేస్తామని చేయలేదు.
- యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.
- పంట నష్టం వివరాల సేకరణ, బోనస్ చెల్లింపుల డిమాండ్లపై సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తూన్నాము...ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ క్లస్టర్ భాద్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విధులపై అధికారులకు అవగాహన కల్పించిన కలెక్టర్ గౌతమ్..

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్ తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులని అక్షింతలు వేసి ఆశీర్వదించిన తక్కలపెల్లి

వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఏప్రిల్ 2 అక్షరం న్యూస్ /

మండలంలోని మంగలవారిపేట కోడ్తి మాటు తండాలో లౌడ్యా నిమ్య భద్రమ్మ కుమారుడు వెంకటేష్ ఝూన్సీ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జిల్లా అధికార ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ల పెళ్లి రవిందర్ రావు ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ యువజనకాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,గ్రామపార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్ ,లౌడ్య కృష్ణసీనియర్ నాయకులు పులిగిల్ల నాగరాజు ,నాగేశ్వరరావు,లౌ డ్య రమేష్ ,లక్ష్మణ్, రమేష్,లాకావత్ రవి, పుల్యా నాయక్ ,సుమన్, శ్రీను సీనియర్ నాయకులుయూత్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

లోక్ సభ ఎన్నికల్లో ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు పిడబ్ల్యుడి ఓటర్లకు ఫార్మ్ 12 డి.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్:

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించబడిన పిడబ్ల్యుడి ఎస్ ఓటర్ (2682) 85o (570) మొత్తం -3252 ఓటర్ లకు లోక్ సభ, 2024 ఎన్నికల యందు వారి ఇంటి వద్దనే ఓటు హక్కు ను వినియోగించు కొనుటకు ఫామ్-12 డి దరఖాస్తులను బి ఎల్ ఓ అండ్ బి ఎల్ వో సూపర్వైజర్ల ద్వారా ఓటర్ ఇంటికి నేరుగా పంపిణి చేయడం జరుగుతుందని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ మదనపల్లి జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) 23 రామగుండం కాన్స్టెన్సీ శ్రీమతి జిందా అరుణ శ్రీ ఐఏఎస్ తెలిపారు.కావున ఇట్టి ఆవకాశాన్ని గుర్తించబడిన పీడబ్ల్యుడివోస్ 85o ఓటర్ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 2:

ప్రభుత్వం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని శివాజీనగర్ గ్రామంలో ఐకేపి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు మంగళవారం ప్రారంభించారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యం క్వింటాళుకు రూ.2203. కామన్ గ్రేడ్ క్వింటాళుకు రూ.1883 ధర ప్రభుత్వం ప్రకటించిందని అధికారులు తెలిపార . కార్యక్రమంలో ఐకేపి ఎపిఎం కే.సారయ్య, సీసీలు సంపత్, రీనావతి, వివోఏ రాజేశ్వరి, మెంబర్లు శోభ, కావ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్ చేతుల మీదుగా వ్యాసరచన పోస్టర్ విడుదల

గద్వాల జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్02/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

అయిజలో వ్యాసరచన పోటీలు అయిజ సబ్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అయిజలో వ్యాసరచన పోటీలు అయిజ పట్టణ పరిధిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ వ్యాసరచన పోటీలు అయిజ పట్టణ పరిధిలో ఉన్న కాకతీయ స్కూల్ నందు ఈ శనివారం అనగా 06-02-2024 న 8,9,10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంబెద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకను నైపుణ్యాను పెంపొందించే ఇలాంటి ప్రోగ్రాం లను నిర్వహించడం అనేది గొప్ప ఆలోచన విధానం అని ఇలాంటి వాటి వల్ల పిల్లలు మహోన్నతమైన వ్యక్తుల చరిత్రను తెలుసుకుని వారి ఆలోచన విధానాల్లో నడవడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తున్నాము అని అన్నారు.అలాగే ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ తీసుకుని ఈ ప్రోగ్రాంలో పాల్గొనేలా పిల్లలను ప్రోత్సహించి పంపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మైసర్ బాబు లోకరాజు ఏఈఓ,శ్రీకాంత్ నరేంద్ర వర్మ ,కాంగ్రెస్ నాయకులు ,వి.సుబ్బన్న, అంజి,దేవరాజు బిఆర్ఎస్ నాయకులు,దేవందర్ కాంగ్రెస్ నాయకులు,మహేందర్,నక్క ప్రవీణ్,బుడగ జంగం జిల్లా అధ్యక్షులు మారెప్ప,చిన్న ,బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

గుంపుల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి నవ్య ఆధ్వర్యంలో ప్రయాణికుల గ్రామ ప్రజల దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎండలు తీవ్రమైతున్న తరుణంలో ప్రయాణికుల కోసం అదే విధంగా ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అదే విధంగా ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవ్య తాళ్లపల్లి మరియు మహేందర్ వెంకటేష్ సమ్మయ్య శివసాగర్ వెంకటేష్ రమేష్ శంకర్ వినయ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

సంఘం అభివృద్ధి నా ధ్యేయం నాయి బ్రాహ్మణ నూతన అధ్యక్షులు సూత్రాల స్వామి

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో పార్వతి శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఓదెల గ్రామ మల్లికార్జున నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులుగా సూత్రాల స్వామిని ఉపాధ్యక్షులుగా చెరకు సదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలియజేశారు ఈ నేపథ్యంలో మిగతా కమిటీ సభ్యులను పాతవారినే కొనసాగించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు నిర్ణయించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకం నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు నా ఎన్నికలకు సహకరించిన ప్రతి సభ్యుడికి నా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా సంఘ%శీ% అభివృద్ధి నా ధ్యేయమని సంఘం సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెన్నంటే ఉండి న్యాయం జరిగేలా చూస్తానని అదేవిధంగా సంఘం అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు చెరకు రాజు సంగం సభ్యులు చెరకు శంకరయ్య సూత్రాల శంకరయ్య చెరకు సదానందం సూత్రాల రవి సూత్రాల మల్లయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు చెరుకు మహేష్, సూత్రాల పోషాలు,సూత్రాల వెంకటేశ్వర్లు చెరుకు శ్రీనివాస్ సూత్రాల శ్రావణ్ సూత్రాల నాగులు తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు

కోనాయిపల్లి గ్రామవాసుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్

మేడ్చెల్ మాల్కాజ్ గిరి ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)

మేడ్చల్ మల్కాజ్గిరి కొనాయిపల్లి గ్రామ వాసులతో సోమవారం ఈటల రాజేందర్ పాలుగొని మాట్లాడుతూ . గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు సంపాదించింది. బస్సులలో ఉచిత ప్రయాణం తప్ప ఇప్పటి వరకూ ఏ మహిళకూ మహాలక్ష్మీ పథకం ద్వారా రెండువేల ఐదువందల రూపాయల సాయం అందలేదు.

ఏ రైతుకూ రుణమాఫీ జరగలేదు. ఆటో వాళ్లకు పన్నెండు వేల రూపాయల సాయం అందలేదు. ఇప్పటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచిపోయింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బ్యాంకుల్లో రుణాలు లేని రైతులు వెంటనే రుణాలు తీసుకోమని, తమ ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీలు గుప్పించాడు. కానీ ఇంతవరకూ ప్రజలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదు. ఇప్పటికే మీకు చెప్పే మాటలకు, చేతలకు ఉన్న తేడా అర్థమయ్యే ఉంటుంది. కానీ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు. 12 కోట్ల టాయిలెట్లు నిర్మించి, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారు ప్రధాని మోదీ. కరోనా మహమ్మారి కాలంలో ప్రతీ ఒక్కరికీ తిండికి లోటు లేకుండా మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇచ్చారు మోదీ. రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజానీకానికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇప్పించారు మోదీ. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉచితంగా కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేయలేకపోయాయి. అలాంటిది మనదేశం ఇతర దేశాలకు కూడా కరోనా వ్యాక్సిన్స్ అందించి ఆదుకుంది. గతంలో బ్యాంకులంటే తెలియని పేద ప్రజానీకానికి కూడా జన్ ధన్ ఖాతాల ద్వారా జీరో బ్యాలెన్స్ ఎకౌంట్లు ఓపెన్ చేయించారు ప్రధాని మోదీ. నేడు ప్రతీ చిన్న వ్యాపారులు కూడా డిజిటల్ పద్ధతిలో ఫోన్‌పే ద్వారా సులువుగా డబ్బు ట్రాన్సఫర్స్ చేసుకుంటున్నారు. దశాబ్దాలుగా కోర్టులో ఉన్న అయోధ్య సమస్యను చాలా సులువుగా పరిష్కరించడమే కాకుండా, ప్రపంచం నివ్వెరపోయే రీతిలో అద్భుతంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం చేసి, చూపించిన ఘనత ప్రధాని మోదీదే. ప్రజల మత విశ్వాసాలను, నమ్మకాలను కాపాడుతున్నారు. ఇంతటి గొప్ప నేత అయిన నరేంద్రమోదీని మనం గెలిపించుకోవలసిన అవసరం ఉంది. అందుకే ఇప్పుడు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ పార్టీని కమలం పువ్వు గుర్తుకే ఓటేసి గెలిపించని అన్నారు

తండ్రి మందలించాడని యువకుడు ఆత్మహత్య..!

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 2(అక్షరం న్యూస్)

రామకృష్ణాపూర్ పట్టణాల్లోని రామాలయం ఏరియాకు చెందిన సిగ్గం మోహన్ కుమార్(17) అనే యువకుడు చదువుకోమని తండ్రి మందలించాడని సోమవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు . మృతుని తండ్రి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు హైదరాబాదులో పాలిటెక్నిక్ చదువుతున్నాడని, మృతుని తండ్రి రామకృష్ణ సోమవారం మోహన్ కుమార్ ఇంట్లో ఒక రూమ్ లో కూర్చుని మొబైల్ ఫోన్ చూస్తూ ఉండడానికి గమనించి చదువుకోవాలని మందలించడంతో మోహన్ కుమార్ మనస్థాపానికి లోనై ఇంట్లో ఉరి వేసుకున్నాడని ఎస్సై తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు.

ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల ఏప్రిల్ 02: (అక్షరం న్యూస్)

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. మంగళ వారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతే వాడ తిప్పన్న పేట పట్టణ ప్రాథమిక కేంద్రాలలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి సంబంధించిన అధికారులు ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల సూచించే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ

ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సంబంధిత అధికారులు ఎమ్మార్వో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఏసిపి,సిఐ

సిద్దిపేట ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)

నెంబరు ప్లేట్లులేని వాహనాలపై, మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణం హైదరాబాద్ రోడ్ కొత్త బస్టాండ్ ఎదురుగా నెంబర్ ప్లేటు లేని వాహనాలపై మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి సంబంధిత వాహనదారులకు, కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, కేసులు, విథౌట్ నెంబర్, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, మరియు మైనర్ డ్రైవింగ్ పై 58 కేసులు నమోదు చేయడం జరిగింది అనెంబర్ ప్లేట్ లేని 8 వాహనాలను సీజ్ చేయడం జరిగిందిఅనిఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా

బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ అమలు

సిద్దిపేట ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a)నుండి (f) మరియు 22 (2) (a) ఉ (ఎ), ఉ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం లితేది 03-04-2024 ఉదయం 6:00 నుండి 18-04-2024 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది అని కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 03-04-2024 ఉదయం 6 గంటల నుండి తేదీ: 18-04-2024 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందిలి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45ఎఎ (ూ), 65ఎఎ (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 IPC, సెక్షన్ 70(A), 70(ది) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని డాక్టర్ బి.అనురాధ, కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట తెలిపారు

ఎన్నికలశిక్షణ కేంద్రాన్నిపరిశీలించిన కలెక్టర్

జనగామ,ఏప్రియల్(2)(అక్షరం న్యూస్)

జిల్లాలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఎన్నికలఅధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈశిక్షణకు పీవోలు, ఏపీవోలు తప్పనిసరిగా హాజరుకావాలని, వంద శాతం విజయవంతం చేయాలని అన్నారు. మాక్ పోలింగ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఫార్మ్-12లోని సవరణలపై తగు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ పని విధానాన్ని పరిశీలించి,సంబంధిత వివరాలనుఅడిగితెలుసుకున్నారు.అనంతరం, రఘునాథపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మండల స్థాయిలోసమావేశాలనుఏర్పాటుచేయాలని,గ్రామ పంచాయతీ స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలకు శిక్షణ తరగతులు రెండు రోజుల్లో నిర్వహించాలని సూచించారు. హీట్ స్ట్రోక్ పై ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినన్నిఅందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వల గురించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఓపీ సేవలు, రక్త పరీక్షలను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు.ఈతనిఖీలో ఆర్డీఓ జనగామ కొమురయ్య,తహసీల్దార్వెంకన్న,డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ఎర్రబెల్లికి భారీ బిగ్ షాక్.

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో
కాంగ్రెస్ పార్టీకి లాభిస్తున్న వలసలు
రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు
పార్టీ పరిస్థితులనుచూస్తూభయపడుతున్న
బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు
జైళ్లపాలవడం,పోలీస్ కేసుల నమోదులపై
బిఆర్ఎస్ తో విసిగివేసారి పోతున్న ప్రజలు
ప్రజాధరణ సత్సంబందాలను
కోల్పోతున్న బిఆర్ఎస్.

జనగామ, ఏప్రియల్(2):(అక్షరం న్యూస్)

పాలకుర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీమాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావుకు షాక్ల మీదషాక్లుతగులుతున్నాయి.ఆయనపై నమ్మకాన్ని సన్నగిల్లిపోతూ,పార్టీఅధికారాన్నీ కోల్పోయి కేవలంనాలు గునెల లుకూడాపూర్తి కానున్నతరుణ లోపెద్దయెత్తున కార్యకర్తలు,నా యకులు,ప్రజలకు బిఆర్ఎస్ పార్టీపైప్రేమ ఆప్యాయత,అభిమానం అభిప్రాయాలు దూరమవుతున్నాయి.బిఆర్ఎస్పార్టీ జైళ్ల పాలుకావడం పోలీస్ కేసుల నమోదులపై ప్రజలు,కార్య కర్తలు,నాయకులుభయభ్రాంతులకు లోనవుతున్నారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ సముద్రంలో మునిగిపోయే నావ లాంటిదని తెలుసుకొని ప్రజలకెలంటి న్యాయంజరుగు దనేనమ్మకంతోకార్ యకర్తలు,నాయకులు,కాంగ్రెస్పార్టీలో పెద్దఎత్తున వల సలతో చేరుతున్నారు.మంగళవారం పాల కుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల .ఝాన్సీ రాజేందర్రెడ్డిల ఆధ్వర్యంలో,బీఆర్ఎస్పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు,ముఖ్యనాయకులైన రెండు వేల మంది కార్యకర్తలు తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా లను కప్పుతూ పార్టీలోకి సాధార%శీ%గా ఆహ్వా నించినారు.కాంగ్రెస్పార్టీలో చేరినవారిలో పాలకుర్తిపట్టణమాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మారం.శ్రీనివాస్,మాజీఎంపీటీసీ అంగడి. సోమనరసయ్య,మాజీవార్డుసభ్యులు,గంగు.పట్టాభిరామ్మూర్తి,పన్నీరు.వెంకన్న,చిదురాల.స్వరూప-మార్కండేయ, నెమరు గోమ్ముల శ్రీనివాసరావు, శివరాత్రిసోమయ్య, కత్తుల సీతారాములు,తదితరులున్నారు.. ఈకార్య క్రమంలో పాలకుర్తి బ్లాక్కాంగ్రెస్అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, తొర్రూరు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కాకిరాల.హరిప్రసాద్, పాల కుర్తి మండలనాయకులు మొగుళ్ళ కుమార్ గౌడ్,దర్దేపల్లి మాజీసర్పంచ్ జలగం కుమార్, కాంగ్రెస్పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

నిరుపేద యువతి వివాహంకి ఆర్థిక సహాయం చేసిన వివేకానంద యూత్ క్లబ్

- సాంబారి కావ్య వివాహం కి ఆర్థిక సహాయం చేసిన
- వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సాంబారి మంజుల భర్త కరోనా తో చనిపోవడం వలన వీరి కూతురు కావ్య వివాహానికి వివేకానంద యూత్ క్లబ్ తరపున ఆర్థిక సహాయం చేసినారు. ఈమె వివాహం కి ఇంకా ఎవరైనా సహాయం చేయదలచిన వారు 9505927740 ఫోన్ నంబర్ లో సంప్రదించడము గాని, డబ్బు పంపటం చేయగలరని వివేకానంద యూత్ క్లబ్ వారు తెలిపారు.

ఓటు అనే వజ్రాయుధంతో సరైన నాయకున్ని ఎన్నుకోవాలి : బీ.శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 02/ అక్షరం న్యూస్ : ఓటు అనే వజ్రాయుధంతో మన పాలకులను మనం ఎన్నుకోవాలని స్వీప్ నోడల్ ఆఫీసర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓట్ ఫర్ షూర్ అనే థీమ్ తో మంగళవారం రాజేంద్ర నగర్ జీహెచ్ ఎంసీ పరిధిలో శానిటేషన్ సిబ్బందితో జీహెచ్ ఎంసీ కార్యాలయం నుంచి వివిధ కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును రక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఓటు విలువను గుర్తించకపోతే తీవ్రంగా నష్ట పోతామన్నారు. మన భవిష్యత్తు బాగుండాలంటే, మన దేశం బాగు పడాలంటే, అభివృద్ధి చెందాలంటే కేవలం ఓటు మాత్రమే మార్గమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రాదారాణి, వి.శ్రీనివాసులు, స్వర్ణలత, జీహెచ్ ఎంసీ సిబ్బంది, శానిటరీ జవాన్లు, స్వీపర్లు, కామాటీలు పాల్గొన్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

ట్రాక్టర్ల మితిమీరిన వేగంతో ప్రాణాలకు ముప్పు

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలంలో జోరుగా ఇసుక అక్రమ రవాణా సాగుతోందనీ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి అన్నారు వచ్చే ఇసుక ట్రాక్టర్లుకు ఒక్క ట్రిప్పుకు పర్మిషన్ తీసుకుని నాలుగు ట్రిప్పులు కొడుతున్నారని మితిమీరిన వేగంతో నడుపుతడంతో గ్రామ ప్రజలకు రోడ్డుపై వెళ్లే వాహనదారులకు అనుకోకుండా ఇసుక ట్రాక్టర్ల బారిన పడి మృతి చెందుతారో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు రెవెన్యూ మరియు పోలీస్ మైనింగ్ అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్ల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రాణా నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని.ఇసుక ట్రాక్టర్ల వల్ల ప్రమాదాలు జరిగితే దీనికి పూర్తి బాధ్యత అధికారులే బాధ్యత వహించాలి ఇప్పటికైనా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారన్నారు

మంచాల గణేష్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవం

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని ఆధ్యాత్మిక సంస్థ శ్రీ రామచంద్ర మిషన్ వారు ఈ సంస్థ కోఆర్డినేటర్ మంచాల గణేష్, కోడం సతీష్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని అన్ని ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి శాలువాతో సన్మానించి మెమెంట్టును బహుకరించారు. అన్ని రకాల ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు వారి సంస్థల యొక్క కార్యకలాపాలను ఆధ్యాత్మిక జ్ఞానాన్ని భావాన్ని వచ్చేసిన భక్తులకు ప్రజలకు తెలియజేశారు.

సిరిసిల్ల శ్రీరామచంద్ర మిషన్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము గత కొన్ని సంవత్సరాలుగా ఉచితంగా ధ్యాన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ అర్హులేనని ఇట్టి శిక్షణ పొందడానికి సిరిసిల్లలోని కార్తికేయ హాస్పిటల్ మూడవ అంతస్తు లో గల శ్రీ రామచంద్ర మిషన్ సెంటర్ లోని ప్రతినిధులను సంప్రదించి ఇట్టి ధ్యాన శిక్షణ పొందవచ్చని తెలియజేశారు.

స్వార్థ రాజకీయాల కోసం రైతులను ప్రతిపక్ష నాయకులు వాడుకుంటున్నారు...

- మంత్రి పొన్నం ప్రభాకర్

%హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 02(అక్షరం న్యూస్)

స్వార్థ రాజకీయాల కోసం రైతులను ప్రతిపక్ష నాయకులు వాడుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సామాజిక ఉద్యమకారుడు, బహుజనులకు ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కులగణనతో పాటుగా 17 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా స్వార్థ రాజకీయాల కోసం రైతులను ప్రతిపక్ష నాయకులు వాడుకుంటున్నారని అన్నారు .రైతుల సమస్యల పేరిట ఇక్కడ దీక్ష చేస్తున్న ఎంపీ బండి సంజయ్ దిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ ముందు దీక్ష చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సంబోధించారు. ఓట్ల కోసం మొన్నటిదాకా రాముని ఫొటో పెట్టుకొని, ఇప్పుడు రైతుల పేరిట ముసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కుంగిపోతే సలహాలు, ఇవ్వకుండా నాలుగు నెలలుగా మాట్లాడని కేసీఆర్, ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు.రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి, రాష్ట్రంలో కరవు పరిస్థితుల దృష్ట్యా కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ బండి సంజయ్ కలిసి రావాలని కోరారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలిగింది. భూగర్భ జలాలు పడిపోతున్నాయన్నారు . దాన్ని కూడా కాంగ్రెస్ కరవు తెచ్చింది అని ఆరోపించే వ్యక్తులకు కనీస జ్ఞానం కలగాలని కోరారు.

గ్రామాలకు కనీస వసతులు కల్పించలేని దుస్థితిని అధిగమిద్దాం

- ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తా....
- పదేళ్ళలో తిరోగమించిన నియోజకవర్గాన్ని అభివృద్ధివైపు నడిపిద్దాం....
- చట్టసభలో ప్రజాగొంతుక వినిపించే ఏకైక గొంతుక సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని
- పాల్వంచ ఏజెన్సీ గ్రామాల్లో ఎమ్మెల్యే కునంనేని విస్తృత పర్యటన....

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.02/ అక్షరం న్యూస్: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి పని చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సారేకళ్ళు, కారగట్టు, కోడిపుంజులవాగు, పూసలతండా, పుల్లయ్యగూడెం, పునుగుల, దేవిజాతండా, నాగారం కాలనీ, వీరు నాయక్ తండ, బిక్కు తండా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళలో అభివృద్ధి కుంటుపడిందని ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధివైపు నడిపిద్దామని పేర్కొన్నారు. గ్రామాలకు కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాల్వంచ మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రచించి ఉన్నామని, త్వరితిగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయబోతున్నట్లు వివరించారు. నియోజవర్గం అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష ,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, సిపిఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమలి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, జకరయ్య, ఎస్.కె. పాషా, సురేష్, నాగేశ్వరరావు, భూక్యా విజయ్, వేములపల్లి రాజశేఖర్, సత్యనారయణ, కాంగ్రెస్ నాయకులు కొండా వెంకన్న, బీవీ రావు, ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులపై పౌరసరఫరాల శాఖ కొరడా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్) . ఓదెల మండలంలోని చెలరేగిపోతున్న బియ్యం మాఫియా నెలసరి బియ్యం రాగానే లబ్ధిదారులకు పైసల రూపేనా చెల్లించి రేషన్ బియ్యం అడ్డదారిన అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు అదేవిధంగా ఓదెల మండలం నుంచలే లారీలకు లారీలు అడ్డదారిన తరలిపోతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి కొంతమంది డీలర్ల పై మంగళవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని రేషన్ షాపు దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో తనిఖీ చేశారు ఈ నేపథ్యంలో రేషన్ షాప్ నెంబర్ .4420 షాప్ లో తనిఖీ చేయగా 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిలువలలో తేడా ఉన్నట్లు గుర్తించి అధికారులు ఈ రేషన్ బియ్యాన్ని నల్ల బజార్ కు తరలిస్తున్నట్లు భావించి తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం కేసు రిజిస్టర్ చేసి జిల్లా కలెక్టర్ కు నివేదించినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండలంలో భారీ ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు

జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉదారత

రాజన్న సిరిసిల్ల/స్టాపర్/ ఏప్రిల్ -2 (అక్షరం న్యూస్):

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మకాలనీ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినా మంగళపల్లి మల్లీశ్వరి - పోశెట్టి కూతురి వివాహానికి తన వంతు సాయంగా 50 కేజిల బియ్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గడ్డం మధుకర్ (చోటు) కు ఈ సందర్భంగా వదువు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీరాం నరేష్, దూస మహేందర్, రచమల్ల సుదర్శన్, బండారి కిషన్ తదితరులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిష్మతి కళాశాల విద్యార్థి తల లభ్యం

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిష్మతి కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎనగంటి అభిలాష్ (20) మార్చి 1న అదృశ్యమవగా విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదుతో తిమ్మాపూర్ పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న క్రమంలో మార్చి 27న మహాత్మానగర్ గ్రామ శివారులోని గవ్వ రవీందర్ రెడ్డి వ్యవసాయ బావిలో అభిలాష్ మృతి చెంది తల లేకుండా శరీరభాగం మాత్రమే లభించడం సంచలనంగా మారింది.అదే బావిలో మృతుడి తల కోసం 6 రోజులుగా కేసును చేధించాలనే లక్ష్యంతో పోలీసులు నిద్రాహారాలు మాని బావిలోని నీటిని తీయిస్తూ గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం నీటిని పూర్తిగా తీయించడంతో మృతుడి తల భాగం లభించింది.అనంతరం తల భాగానికి బావివద్దనే వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.తల కూడా దొరకడంతో కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం తల, శరీరభాగాలను డీఎన్ఏ పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్ కి తరలించినట్లు ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస లో పాల్గొననున్న డిగ్రీ విద్యార్థినియులు

మద్నూర్ /ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

సిసిఈ ఆదేశాలతో ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే జిజ్ఞాస కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(%ూ%)బిచ్కుంద విద్యార్థినియులు సెలెక్ట్ కావడం జరిగింది. బి.ఏ విద్యార్థులు ఎకానమిక్స్ విభాగంలో " ఎస్టడీ ఆఫ్ సోషియో ఎకనామిక్ అగ్రికల్చర్ లేబర్ ఇన్ బిచ్కుంద మండలం కామారెడ్డి జిల్లా "అనే అంశం ఎంపిక కాబడింది. డాక్టర్ జి. వెంకటేశం గారి పర్యవేక్షణలో రేపు పుష్పలత, సాత్విక, అరుణ, వైష్ణవి, అపర్ణ, విద్యార్థుల బృందం రేపు హైదరాబాద్ లోని బేగంపేట్ మహిళా కళాశాలలో పాల్గొనబోతున్నరని తెలిపారు. కళాశాల నుండి ఎంపికైన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జి గారు అభినందించారు. వారికి పలు సూచనలు, సలహాలు అందించి ప్రతిభ నైపుణ్యం తో కళాశాల పేరు ప్రాక్యతాను పెంపొదించాలని కోరారు.

ఉత్తమ గాయకుడిగా ఉగాది పురస్కార్ అవార్డుకు ఎంపికైన గద్దల శశిభూషణ్

పలువురి అభినందనలు.

గోదావరిఖని ప్రతినిధి /పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్:

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 2024 సంవత్సరంకుగాను ఉత్తమ గాయకునిగా ఉగాది పురస్కార్ అవార్డు కు గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన గద్దల శశిభూషణ్ ఎంపికయ్యారు.బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవా కళ బృందం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు 2024 ఉత్తమ గాయకుడిగా అవార్డుకు గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన గద్దల శశిభూషణ్ ఎంపికయ్యారు. నవరస గాయకులుగా పాటకు ప్రాణం పోస్తూ కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని కళా రంగంలో మీరు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని బిట్ బిట్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు తుమ్మల విజయ్, గ్రాండ్ మాస్టర్ కొరియోగ్రాఫర్ పులిపాక దేవేందర్, డాన్స్ మాస్టర్ వీర్ల ప్రశాంత్,మాస వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామిలు తెలిపారు.గద్దెల శశి భూషణ్ చేస్తున్న సేవలను అభినందిస్తూ 2024 ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బిట్ బిట్ డాన్స్ అకాడమి తరఫున ఈనెల 5న పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఉత్తమ గాయకుడిగా ఉగాది పురస్కార్ అవార్డును అందజేయన్నట్లు వారు పేర్కొన్నారు.ఉత్తమ గాయకుడిగా ఉగాది పురస్కార అవార్డుకి ఎంపికైన గద్దల శశిభూషణ్ ను సీనియర్ పాత్రికేయులు అక్షరం ప్రతినిధి సిరిమల్లె మధు,సీనియర్ జర్నలిస్ట్ బండ రాము గౌడ్,సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు పద్మశాలి సేవా సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు చిప్ప రాజేశం,నాగరాజు తదితరులు అభినందనలు తెలిపారు.

సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలు

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ

తెలంగాణాలో మ్నెఘుల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %--%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.

పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.

ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ సంఘ సభ్యులు మార్గ సదానందం గౌడ్ మార్క సతీష్ గౌడ్ మాచర్ల కొమురయ్య గౌడ్ బండారి కుమార్ గౌడ్ చింతల పరుశురామ్ గౌడ్ పోతుగంటి వెంకటేష్ గౌడ్ ఆమడగాని కుమార్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన దయాకర్ రెడ్డి..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ :నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో 15రోజులుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ క్రికెట్ టోర్నీ మంగళవారం ముగియగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్ మ్యాచ్లో తిరుమలాయపాలెం మండలం కేశవాపురం జట్టు ప్రథమ, ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట జట్టు ద్వితీయ స్థానాల్లో నిలవగా క్రీడాకారులకు ట్రోఫీ, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పోటీల వల్ల చక్కటి స్నేహభావం నెలకొంటుందని, క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకుంటారని అభయమి చ్చారు.

మారెమ్మ అమ్మవారి సన్నిధిలో చిన్నారికి దీవెన..

రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి అమ్మవారి సన్నిదానంలో ముత్తగూడెం మాజీ సర్పంచ్ గోనె భుజంగరెడ్డి కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకను నిర్వహించగా... రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి దయాకర్ రెడ్డి ఆ చిన్నారిని ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. అలాగే నాయుడు పేటలో కాంగ్రెస్ నాయకురాలు రజిని కుమారుడు అనారోగ్యంతో బాధ పడుతుండగా దయాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి, నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాణోతు భాస్కర్, హరి, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు మురళి, మల్లయ్య, మహేష్, కోటయ్య, బాణోతు బాబూరావు, జగదీష్, మందడపు నాగమణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించిన"వికాస్ నాగండ్ల"!

రవీంద్ర భారతిలో ప్రశంసలతో మారుమోగిన రామగుండం ఎడ్యుకేషనిస్ట్ పేరు.

విద్యా సేవకుడిగా,సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవి కుమార్.

విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం.

దైవజ్ఞ శర్మ, సరస్వతీ మాత ఉపాసకులు.

పెద్దపల్లి/ గోదావరిఖని ప్రతినిధి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్:

శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించినారు"వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగండ్ల రవి కుమార్.ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బంగారు నంది అవార్డు విశిష్ట అతిథి దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ రవీంద్ర భారతిలో రామగుండం ఎడ్యుకేషనిస్ట్ రవికుమార్ పేరు ప్రశంసలతో మారుమోగడం సంతోషకరమైన విషయమని కొనియాడారు.విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవి కుమార్ బంగారు నంది ప్రతిభా పురస్కార్ ఆవార్డుకు పూర్తి అర్హులు అని ప్రశంసించారు.విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం అని స్పష్టం చేశారు. నిత్యం పేద విద్యార్థుల కోసం ఆలోచన చేసే సాధారణ కుటుంబం నుండి ఈ స్థాయికి ఎదిగిన విద్యావేత్త రవికుమార్ తెలంగాణ జాతి గర్వించదగిన ఆణిముత్యం అని అన్నారు. చదువు సంస్కారంతో పాటు భవిష్యత్తును నిర్మిస్తుంది అని గట్టిగా నమ్మిన వ్యక్తి రవికుమార్ అని అభినందించారు. సేవలను గుర్తించి అవార్డులను, పురస్కారాలను అందిస్తున్న శిఖర ఆర్ట్స్ కార్యక్రమ డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ సేవలు ప్రశంసనీయమని తెలిపారు. జాతికి అంకితమైన సేవకులను ఘనంగా పురస్కరించుకోవడం శుభ పరిణామం అని,సమాజ పౌరుల బాధ్యతని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు,జేకే భారవి (ప్రముఖ కథా రచయిత సినీ దర్శకులు),మౌనశ్రీ మల్లిక్ (ప్రముఖ సినీ కథా రచయిత), భవానీ రెడ్డి, కిరణ్ కుమార్, సుజాత, చక్రపాణి, శిఖర ఆర్ట్స్ సభ్యులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు అవగాహనను ప్రజలకు తెలియజేయాలి...

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే అధికారులు విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన 5కె రన్ ను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెకర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం పార్క్ వరకు పరుగు నిర్వహించారు. పరుగులో ప్రతిభ కనబరిచిన నలుగురికి జిల్లా కలెక్టర్ నగదు బహూకరించారు.

అనంతరం అందరూ కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5కె రన్ లో వెయ్యి మంది యువత పాల్గొన్నారని, వీళ్ళందరూ కూడా తప్పనిసరిగా ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలని, నమోదు చేయడానికి ఏప్రిల్ 14 లాస్ట్ డేట్ అని, నమోదయిఉంటే ఓటు హక్కుని తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి మే 13వ తారీకు ఉపయోగించుకోవాలని సూచించారు.

సి విజిల్ యాప్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని, రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తే ఒక ఫోటోతీసి పంపిస్తే టీం వెంటనే అక్కడికి వెళ్లి వాళ్ళని అదుపులోకి తీసుకుంటుందని చెప్పారు.మునిసిపల్ కమిషనర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వినియోగించుకోవాలని కోరారు. ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా వారి ఓటు హక్కు ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని, సి విజిల్ యాప్ ద్వారా అవినీతి అక్రమాలను అరికట్టవచ్చని చెప్పారు.

5కె రన్ లో పాల్గొన్న , శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, యూవరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల/ ఏప్రిల్ -2(అక్షరం న్యూస్):

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కోసం ఉద్దేశించిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వేములవాడ డివిజన్ కు సంబంధించి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే పీఓ లు, ఏపీఓ లు, ఓపీఓ లకు పోలింగ్ విధులు, నిర్వహణపై ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. సిరిసిల్లలో మొత్తం 1,685 మంది, వేములవాడలో మొత్తం 1050 మంది సిబ్బందికి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 4, 6 వ తేదీల్లో పీఓ లు, ఏపీఓ లకు ఉదయం నుండి సాయంత్రం వరకు, 8 వ తేదీన ఓపీఓ షిఫ్ట్ ల వారీగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొంత మందికి, తిరిగి మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు కొంత మందికి శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు.

పోలింగ్ విధులు నిర్వర్తించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తును శిక్షణా కేంద్రాల్లో అందించాలని సూచించారు. శిక్షణ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి భోజన సదుపాయం, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

క్షేత్ర పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పి.గౌతమి, వేములవాడ ఏఆర్ఓ రాజేశ్వర్, చీఫ్ ప్లానింగ్ అధికారి పి.బి.శ్రీనివాస చారి, డీఈఓ రమేష్ కుమార్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్ కుమార్, తహశీల్దార్లు షరీఫ్ మోహినొద్దీన్, మహేష్ కుమార్, నాయబ్ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

అరుంధతిలో పశుపతిలా చంద్రబాబు

- వదలబొమ్మాళి అంటూ వస్తున్నాడు
- మేం మంచి చేశాం కనుకనే మాపై మూకుమ్మడి దాడి
- కలసికట్టుగా వస్తున్నారు జాగ్రత్త
- ఇంటింటికి వెళ్లి ఓట్లడిగే దమ్ము మాకుంది
- మదనపల్లి సభలో వైకాపా అధినేత జగన్

ఏప్రిల్2(అక్షరంన్యూస్)

ఏపీలో ఎన్నికల ప్రచారంలో వైకాపా అధినేత, సిఎం జగన్ దూసుకు పోతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో వైసీపీ అధినేత జగన్, ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు, వారాహి విజయభేరి పేరుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తూ జనంలోకి వెళ్లిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హడావిడితారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో మదనపల్లిలో ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో పాల్గొన్న జగన్ టీడీపీ అధినేత చంద్రబాబుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అరుంధతి సినిమాలో పశుపతిలాగా చంద్రబాబు బయటికి వచ్చాడని, ఐదేళ్ల తర్వాత బయటికి వచ్చిన ఈ పసుపుపతి వదల బొమ్మాళీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. అన్నారు. జగన్ ఎవడికి భయపడడని, 2019 లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ప్రభుత్వం మనదని అన్నారు.ఇప్పుడు ప్రతీ కార్యకర్త గడపకు వెళ్లి మా పార్టీకి ఓటు వేయండి అని అడుగుతున్నారు అంటే అది మన పార్టీ దమ్ము అని అన్నారు.99 మార్కులు తెచ్చుకున్న స్టూడెంట్ పరీక్షలకు భయపడతాడా అని,10 మార్కులు కూడా తెచ్చుకొని స్టూడెంట్ కు భయపడతాడా అని అన్నారు.పేదల పక్షాన గెలుపు కోసం నేను సిద్ధమని,నా గెలుపు కోసం మీరంతా సిద్ధమేనా అన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో వైఎస్సార్సీపీ గెలవబోతుంది. ఎక్కడా ఒక్క సీటు కూడా తగ్గేందుకు వీలు లేదు.. డబుల్ సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.. మీరంతా కూడా సిద్ధమేనా' అంటూ మదనపల్లిలో 'మేమంతా సిద్ధం' బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వ్యాఖ్యానించారు.మదనపల్లిలో కనిపిస్తున్న ప్రజాభిమానం.. జనసముద్రంలా తలపిస్తోందన్నారు సీఎం జగన్. పేదల వ్యతిరేకులను, పెత్తందారులను, ప్రతిపక్ష కూటమిని ఓడించాలన్న సంకల్పంతో తరలివచ్చిన సమరయోధుల సముద్రంలా కనిపిస్తుందని తెలిపారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో ఆరు వారాల్లో జరగబోయే కురుసంగ్రామంలో పేదల పక్షాన, పేదల భవిష్యత్తు కోసం భవిష్యత్తులో గొప్ప విజయం కళ్ల ఎదుటే కనిపిస్తుందన్నారు.

ఎన్ టి పి సి రిజర్వాయర్లో పడి యువకుడు మృతి

జ్యోతి నగర్ ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎలకలపల్లి గేటుకు చెందిన మునుకుంట్ల అరుణ్ (23) అనె యువకుడు మంగళవారం ఎన్టిపిసి రిజర్వాయర్లో పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఇంటికి పోలీసులు తెలిపారు. అనారోగ్య సమస్యలతోనే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడని అన్నారు. శవాన్ని పోస్టుమార్టం పంపి కేసు నమోదు చేసుకుని ఎన్టిపిసిఎస్ఐ ఉదయ్ కిరణ్ దర్యాప్తు చేస్తున్నారు

ఉపవాస ముస్లిం సోదరులకు డాక్టర్ విజయ్ బండివార్ ఇఫ్తార్ పార్టీ అందజేత

మద్నూర్ /ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

ప్రతి సంవత్సరాం లాగా పవిత్ర మాసం రంజాన్ నెలలో గ్రామానికి చెందిన పశు వైద్యుడు డాక్టర్ విజయ్ బండివార్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ పార్టీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజున మద్నూర్ కేంద్రంలోని జామ మస్జీద్ లో సాయంత్రం 6:35 నిమిషాలకు డాక్టర్ విజయ్ ఉప వాసంలో ఉన్న వారికి రక రకాల పండ్లు, ఫలాలు, ఖార్జులాలు తదితర పండ్లు తీస్కోవచ్చి ముస్లిం సోదరులతో స్వయంగా ఇఫ్తార్ పార్టీలో కూర్చుండి వారి తో ఉప వాసం ఉన్న వారికి ఉపవాసం విరమించడం జరిగింది. డాక్టర్ విజయ్ ఉప వాసం ఉన్న వారికి ఖార్జురం తో ఉపవాసన్ని విరమించడం జరిగింది. నమాజు తరువాత ఉప వాసం ఉన్న ముస్లిం సోదరులకు జామ మస్జీద్ లో అన్నదానా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలువురు ముస్లిం సోదరులు డాక్టర్ విజయ్, మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు గడ్డంవార్, కృష్ణ పటేల్ రౌత్వర్ కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. డాక్టర్ విజయ్ ఆరోగ్యం ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థనలు చేయడం జరిగింది. డాక్టర్ విజయ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర మాసం లో మండు వేసవి లో అధిక ఉష్ణగ్రతలో దేవుడు (అల్లాహ) యొక్క దైవం ఎల్లప్పుడు ఉండాలని సుమారు 14 గంటలు నీళ్లు ముట్టకుండా కఠినమైన ఊవాసాలు ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ నెలలో అందరు ముస్లింలు ఊవాసాలు, ఖురాన్ పాఠనం, 5 పూటలా నమాజు, రాత్రికి తారభి లో పాల్గొని దైవ భక్తిని పొందటం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసం లో ఉపవాసాలు ఉన్నవారికి ఒక సోదర భావం తో ఇఫ్తార్, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

రాజ్యలక్ష్మిని సన్మానించిన బిజెపి నాయకులు..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

ఇటీవల గురుకుల పాఠశాలలో కొలువులకు ఎన్నికైన అన్నారుగూడెం గ్రామానికి చెందిన నీలం కృష్ణయ్య, నారాయణమ్మ దంపతుల కుమార్తె నీలం రాజలక్ష్మి గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలుగా కొలువు పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆమెను శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచి మంచిగా చదువుకొని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, ఎల్లంకి సుధాకర్, జనసేన నాయకులు సంగీతం, సాయి చందు, పాల్గొన్నారు.

సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు మృతి

హైదరాబాద్,ఏప్రిల్2(అక్షరంన్యూస్)

టాలీవుడ్ సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు (62) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహాన్ని చెన్నై సమీపంలోని సిరుశేరులోని నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. బుధవారం నాడు ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. విశ్వేశ్వరరావు మరణవార్తతో ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి గురైంది. కాకినాడలో జన్మించిన విశ్వేశ్వరరావు బాల నటుడిగా కెరీర్ ప్రారంభించారు. తెలుగు, తమిళ చిత్రాల్లో హాస్యనటుడిగా గుర్తింపు పొందారు. ఆయన కెరీర్లో దాదాపు 350కి పైగా చిత్రాల్లో నటించారు. బాలనటుడిగానే 150 చిత్రాల్లో నటించడం విశేషం. సీనియర్ ఎన్టీఆర్, ఎంజీఆర్, చిరంజీవి, రజినీకాంత్, నాగార్జున, పవన్ కళ్యాణ్ ఇలా ఎంతోమంది స్టార్ హీరోలతో ఆయన నటించారు. ఆమె కథ, ముఠా మేస్త్రీ, బిగ్బాస్, ప్రెసిడెంట్ గారి పెళ్లాం, ఆయనకు ఇద్దరు, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, మెకానిక్ అల్లుడు, శివపుత్రుడు, శివాజీ వంటి చిత్రాలతో ఆయన గుర్తింపు పొందారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగానూ ఆయన వ్యవహరించారు.విశ్వేశ్వరరావు ఓ యూట్యూబ్ ఛానల్ను కూడా రన్ చేస్తున్నారు. విస్సు టాకీష్ పేరుతో నడిపిస్తున్న ఆ యూట్యూబ్ ఛానల్లో సినిమాలకు సంబంధించిన పలు విషయాలను ఆయన పంచుకున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలితతో తాను పనిచేశానని.. ఇది తనకెంతో గర్వకారణమని ఆయన చెప్పుకునేవారు.

గీతగోవిందంలా బ్లాక్‌బ్లస్టర్ కావాలి

ఫ్యామిలీ స్తార్ మూవీ ప్రీరిలీజ్ వేడుకల్లో దిల్ రాజు

హైదరాబాద్,ఏప్రిల్2 అక్షరంన్యూస్)

విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ÷ట్ చేస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్ తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, ఎడిటర్ మార్తాండ్ వెంకటేష్, ఆర్ట్ ఏఎస్ ప్రకాష్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్..ఇలా వీళ్లంతా తమ బెస్ట్ ఇచ్చారు. మా సంస్థలో ఎన్నో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ వచ్చాయి. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలేదు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్రమే అనుకున్నంత ఫలితం రాలేదు. మన ఇండియన్ కల్చర్ లోనే ఫ్యామిలీ అంటే మనకొక విడదీయని అనుబంధం ఉంటుంది. అలాంటి కుటుంబానికి తను అండగా నిలబడి అభివృద్ధిలోకి తీసుకొచ్చేవారు ఎందరో ఉంటారు. అలాంటి వారంతా ఫ్యామిలీస్టార్స్ అని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. అమెరికా లాగ మనం పదహారేళ్లకు పిల్లల్ని వారి దారిన వారిని వదిలేయం. రెండు మూడు తరాలు కలిసి ఉంటాయి. ఆ ఫ్యామిలీ వ్యాల్యూస్ ఈ సినిమాలో కనిపిస్తాయి. ఏప్రిల్ 5 నాకు ఎంతో స్పెషల్. ఆ రోజుతో

దిల్ సినిమా రిలీజ్ తో నేను రాజు నుంచి దిల్ రాజు అయ్యాను. అప్పటి నుంచి మొన్నటి బలగం సినిమా వరకు మీరూ, ప్రేక్షకులూ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సపోర్ట్ ఇకపైనా కొనసాగాలి. మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులతో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మీడియా మిత్రుల ఫ్యామిలీస్ కోసం ఫ్యామిలీ స్టార్ స్పెషల్ షో అరేంజ్ చేస్తున్నాం. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్ గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతేగానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. విజయ్ హీరోగా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుంది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కు టైమ్ పట్టేలా ఉంది. అదంతా పూర్తయ్యాక ఆ మూవీ తప్పకుండా సెట్స్ మీదకు తీసుకెళ్తాం. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నా. అన్నారు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ – సీతారామం సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో నాకు ఇంత గొప్ప కెరీర్ ఉంటుందని అనుకోలేదు. సీతారామం తర్వాత హాయ్ నాన్న వంటి మంచి స్క్రిప్ట్ దొరికింది. ఈ రెండు సినిమాల తర్వాత నేను చేసే సినిమాల స్పెషల్ గా ఉండాలని అనుకున్నా. అలాంటి స్పెషల్ స్క్రిప్ట్ ను పరశురామ్ గారు నెరేట్ చేశారు. గోవర్ధన్, ఇందూ, బామ్మ ఇతర క్యారెక్టర్స్ మధ్య బ్యూటిఫుల్ గా స్టోరీ ఉంటుంది. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..– మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. మా కుటుంబంలో మా నాన్న ఫ్యామిలీ స్టార్. డైరెక్టర్ పరశురామ్ ఈ కథ చెప్పినప్పుడు ఆయన లైఫ్ లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పాడు. కథ వింటున్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. అందుకే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ కు గోవర్ధన్ అనే పేరు పెట్టమని చెప్పాను. ఎందుకంటే ఆ పేరు పెట్టుకున్న తర్వాత ఎమోషన్స్ పలికించడం సులువు అవుతుంది. ఆయన ఎలా ఫ్యామిలీ కోసం పనిచేసేవారో గుర్తుకువస్తుంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ సినిమా విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నానని అన్నారు.

కొత్త లుక్స్‌లో మహేశ్ బాబు

రాజమౌళి సినిమా కోసమేనా అంటూ కామెంట్స్

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. మరోవైపు మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కువ రోజులు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యానికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి.గుంటూరు కారం'చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో ÷ూఓ29 సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్‌పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల మహేశ్ ఓ వేదికపై వెల్లడించారు. చిత్రీకరణ కోసం ఎ÷–జగైటింగ్‌గా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాజాగా మహేష్ లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ట్రెండీ లుక్‌లో మహేష్ ఆకట్టుకుంటు న్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ వర్కౌట్స్ చేస్తున్నారు. అలాగే రాజమౌళి స్క్రిప్ట్ ÷నైల్ చేయడంతోపాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నారు. ఆర్టిస్టులను ఫైనల్ చేసే పనిలో ఉన్నారు.. ఇక రెండు మూడు నెలల్లో షూటింగ్ పనులు మొదలయ్యే అవకాశాలున్నాయి.

కిరణ్ అబ్బవరంతో హనుమాన్ ఏకర్స్ మూవీ ?

హైదరాబాద్,ఏప్రిల్2 అక్షరంన్యూస్)

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఆయన హీరోగా వచ్చిన గత సినిమాలేవి ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. చివరగా ఆయన హీరోగా వచ్చిన మూవీ రూల్స్ రంజన్. తమిళ దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. నిజానికి ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకున్నాడు కిరణ్ కానీ, రిజల్ట్ మాత్రం మారలేదు. ఈ సినిమా విడుదలై ఆరు నెలలు గడుస్తున్నా మరో సినిమాను ప్రకటించలేదు కిరణ్. అయితే తాజాగా కిరణ్ అబ్బవరం సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హనుమాన్ మేకర్స్ అప్పట్లో కిరణ్ అబ్బవరంతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ప్రీ ఇండిపెండెన్స్ బ్యాక్డాప్ లో రానున్న ఈ సినిమాను భారీ తెరకెక్కించనున్నారు అనే టాక్ నడిచింది. కానీ, ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ సినిమా ఉంటుందా? ఉండదా? అనే అనుమానాలు తలెత్తుతు న్నాయి. ఇక హనుమాన్ మేకర్స్ విషయానికి వస్తే.. ప్రస్తుతం వారి చేతుల్లో ప్రెస్టిజియస్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటిలో హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్, అధీర సినిమాలు ఉన్నాయి. వీటితోపాటు మెగా హీరో సాయిధరమ్ తేజ్, నితిన్ లతో కూడా వరుస సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో కిరణ్ అబ్బవరం సినిమా ఉండకపోవచ్చు అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ ఫరీహా త్రిస్నా

హైదరాబాద్,ఏప్రిల్2 అక్షరంన్యూస్)

బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ ఫరీహా త్రిస్నా చరిత్ర సృష్టించింది. 2022లో అరంగేట్రం చేసిన త్రిస్నా.. తన కెరీర్‌లో రెండో హ్యాట్రిక్ సాధించింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం మిర్పూర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో బంగ్లా బౌలర్ రెండో హ్యాట్రిక్ సాధించింది. 2022లో తన టీ20లో అరంగేట్రంలోనే త్రిస్న హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఫరీహా త్రిస్నా హ్యాట్రిక్ తీసింది. 20వ ఓవర్ చివరి మూడు బంతులకు ఎల్లిస్ పెర్రీ, మోలినెక్స్, బెత్ మూనీలను ఔట్ చేసింది. ఈ మ్యాచులో త్రిస్నా తన కోటా నాలుగు ఓవర్లలో 19 పరుగులిచ్చి.. నాలుగు వికెట్లు పడగొట్టింది. ఇందులో ఓ మెయిడిన్ ఓవర్ కూడా ఉండడం విశేషం.

హార్దిక్ పాండ్యా ఖాతాలో చెత్త రికార్డ్

హైదరాబాద్,ఏప్రిల్2 అక్షరంన్యూస్)

రాజస్థాన్ రాయల్స్‌పై ఓటమితో హార్దిక్ పాండ్యా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా వరుసగా మూడో మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత, హార్దిక్ గతంలో హర్భజన్ సింగ్ పేరిట ఉన్న అవాంఛిత రికార్డును సమం చేశాడు.మార్చి 24న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై కెప్టెన్‌గా హార్దిక్ ఆరు పరుగుల తేడాతో ఓడిపోయాడు. మార్చి 27న హైదరాబాద్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. ఐపీఎల్ 2024 మ్యాచ్ నం. 2014లో ముంబై ఇండియన్స్ రాజస్థాన్ రాయల్స్‌తో తలపడింది. సొంతగడ్డపై జరిగిన తొలి మ్యాచ్‌లో ముంబై ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో ఈ టోర్నీలో హార్దిక్ పాండ్యా జట్టు హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. ఈ ఓటమితో హార్దిక్ పాండ్యా చెత్త రికార్డును లిఖించాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా వరుసగా మూడో మ్యాచ్‌లో ఓడిపోయిన హార్దిక్.. గతంలో హర్భజన్ సింగ్ పేరిట ఉన్న అవాంఛిత రికార్డును సమం చేశాడు. 17 ఏళ్ల ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడిన రెండో కెప్టెన్‌గా నిలిచాడు.మార్చి 24న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై కెప్టెన్‌గా హార్దిక్ ఆరు పరుగుల తేడాతో ఓడిపోయాడు. మార్చి 27న హైదరాబాద్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది.అంతకుముందు 2008లో ప్రారంభమైన ఐపీఎల్‌లో హర్భజన్ సింగ్ మొదటి మూడు మ్యాచ్‌లలో ముంబై ఇండియన్స్‌కు నాయకత్వం వహించాడు. ఆ సమయంలో %=జదీ%పై ఐదు వికెట్ల తేడాతో, చెన్నై సూపర్ కింగ్స్‌పై ఆరు పరుగులతో, పంజాబ్ కింగ్స్‌పై 66 పరుగుల తేడాతో ఓడిపోయింది.హర్భజన్ సింగ్ %ఖూ% 2008లో ముంబై ఇండియన్స్‌కు మొదటి కెప్టెన్. ఆ తర్వాత ముంబై జట్టుకు షాన్ పొలాక్, సచిన్ టెండూల్కర్, డ్వేన్ బ్రావో, రికీ పాంటింగ్, రోహిత్ శర్మ, కీరన్ పొలార్డ్, సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం హార్దిక్ కెప్టెన్‌గా ఉన్నాడు.సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై జట్టు 125 పరుగులు మాత్రమే చేయగలిగింది. లక్ష్యాన్ని ఛేదించిన రాజస్థాన్ తొలుత 48 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి క్రీజులో నిలిచిన రియాన్ పరాగ్ 39 బంతుల్లో అజేయంగా 54 పరుగులు చేసి రాజస్థాన్‌కు విజయాన్ని అందించాడు.

ఐపీఎల్ చరిత్రలో ముంబై ఆరోసారి చెత్త రికార్డ్

హైదరాబాద్,ఏప్రిల్2 అక్షరంన్యూస్)

దీంతో రాజస్థాన్ రాయల్స్ వరుసగా మూడో విజయం సాధించగా, ముంబై ఇండియన్స్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. ఈ సీజన్‌లో ముంబై తన తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కోవడం ఇదే తొలిసారి కాదు.ఇంతకు ముందు చాలా సార్లు అతనికి ఇలా జరిగింది. ఐపీఎల్ తొలి సీజన్‌లో కూడా ముంబై తన తొలి మూడు మ్యాచ్‌ల్లో వరుస పరాజయాలను చవిచూడాల్సి వచ్చింది. %ఖూ% 2024లో ముంబై ఇండియన్స్ పేలవమైన ఫామ్ కొనసాగుతోంది. సొంత మైదానంలో జరిగిన మ్యాచ్‌లోనూ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఘోరంగా ఓడిపోయింది.%జ%ఐపీఎల్ 2024 14వ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఏకపక్షంగా 6 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 125 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 15.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ వరుసగా మూడో విజయం సాధించగా, ముంబై ఇండియన్స్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. ఈ సీజన్‌లో ముంబై తన తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కోవడం ఇదే తొలిసారి కాదు. ఇంతకు ముందు చాలా సార్లు అతనికి ఇలా జరిగింది. ఐపీఎల్ తొలి సీజన్‌లో కూడా ముంబై తన తొలి మూడు మ్యాచ్‌ల్లో వరుస పరాజయాలను చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, 2014 సీజన్‌లో అతనికి ఇది జరిగింది. ఐపీఎల్ 2015, ఐపీఎల్ 2018లో కూడా ముంబై తన మొదటి మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఐపీఎల్ 2022లో కూడా అతనితో అలాంటిదే జరిగింది. అయితే 2015 సీజన్‌లో తొలి మ్యాచ్‌ల్లో ఓడిపోయినా జట్టు అద్భుతంగా పుంజుకుని టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇటువంటి పరిస్థితిలో, ముంబై ఇండియన్స్ చాలా నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆ జట్టు ఇప్పటికీ పునరాగమనం చేయగలదు.

ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!

హైదరాబాద్,ఏప్రిల్2 అక్షరంన్యూస్)

చెన్నై సూపర్ కింగ్స్, హైదరాబాద్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శుక్రవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ బరిలోకి దిగడం అనుమానమే అని తెలుస్తోంది. ఆదివారం విశాఖలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోనీ నడవడానికి ఇబ్బంది పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌కు మహీకి విశ్రాంతి ఇవ్వనున్నట్లు నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఐపీఎల్ 2023లో మోకాలి గాయంతో ఇబ్బందిపడిన ఎంఎస్ ధోనీ.. టోర్నీ అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఐపీఎల్ 2024కు కొన్ని నెలల ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఈ సీజన్లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడని ధోనీ.. ఢిల్లీపై చెలరేగాడు. ఈ క్రమంలోనే గాయం తిరగబెట్టినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ విశ్రాంతి ఇవ్వకపోతే గాయం తీవ్రత ఎక్కువై లీగ్ మధ్యలో వైదొలగే అవకాశాలు ఉండడంతో.. ధోనీకి ఇప్పుడే విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నారట. అయితే ఈవిషయంపై సీఎస్‌కే మేనేజ్మెంట్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

ఇప్పుడు ముంబై ఇండియన్స్‌కు 'అతడు' కావాలి

హైదరాబాద్,ఏప్రిల్2అక్షరంన్యూస్)

ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ రాత ఇంకా మారలేదు. హోమ్ గ్రౌండ్‌లో ఆడినా కలిసి రాలేదు. సోమవారం వాంఖడే స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర పరాభవాన్ని చవిచూసిన ముంబై.. హ్యాట్రిక్ ఓటమిని ఖాతాలో వేసుకుంది. బ్యాటర్లు, బౌలర్లు విఫలమవడంతో ముంబైకి వరుస పరాజయాలు తప్పడం లేదు. ముంబై బ్యాటింగ్ గురించి టీమిండియా దిగ్గజ క్రికెటర్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్ స్పందించాడు. ముంబై 'గేమ్ ఛేంజర్'ని మిస్ అయిందని పేర్కొన్నాడు. స్టార్ స్పోర్ట్స్‌లో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. ముంబై ఇండియన్స్ గేమ్ ఛేంజర్ సూర్యకుమార్ యాదవ్‌ని మిస్ అవుతోందని పేర్కొన్నాడు. 'ముంబై ఇండియన్స్ ఖచ్చితంగా సూర్యకుమార్ యాదవ్‌ను మిస్ అవుతోంది. సూర్యకుమార్ నెం.3లో బ్యాటింగ్‌కు దిగి ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడి చేయగలడు. కానీ అతను ప్రస్తుతం అందుబాటులో లేడు. సూర్య త్వరగా జట్టుతో చేరాలని ముంబై ప్రార్థిస్తుంటుంది. ఎందుకంటే.. అతడు గేమ్ ఛేంజర్. సూర్య మ్యాచ్‌ను నిమిషాల్లో మార్చేయగలడు' అని సన్నీ చెప్పుకొచ్చాడు.వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం సూర్యకుమార్ యాదవ్ క్రికెట్‌కు దూరమయ్యాడు. విదేశాల్లో గాయానికి సర్జరీ చేసుకున్నాడు. సర్జరీ అనంతరం వేగంగా కోలుకుని ఫిట్‌నెస్ సాధించాడు. అయితే ఐపీఎల్ 2024లో ఆడేందుకు ఎన్‌సీఏ అనుమతి ఇవ్వలేదు. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ కోసం సూర్య ఎదురుచూస్తున్నాడు. సూర్యకుమార్ ఇప్పటివరకు 139 ఐపీఎల్ మ్యాచులు ఆడి 3249 రన్స్ చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 21 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ఏప్రిల్ 2 అక్షరం న్యూస్: మండలంలోని వేపచెట్టు తండ గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిపల్లి తండాలో నూతనంగా నిర్మించిన బంజారాల ఆరాధ్య దైవం లి"శ్రీ దుర్గమ్మ"లి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.. అనంతరం నియోజకవర్గంలో ఉన్నటువంటి గిరిజన లంబాడ ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి-సంపదలతో, ఆర్థిక సమృద్ధిని కలిగి ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, మార్కెట్ మాజీ చైర్మన్, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

కల్వచర్లలో ఎల్లమ్మ బోనాలు ..!

రామగిరి మండలం/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: మండలంలోని కల్వచర్ల గ్రామంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటింటి నుండి మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ళు , డీ జే సౌండ్ పాటల మధ్య మహిళల నృత్యాలు, యువకుల తీన్మార్ స్టెప్పుల మధ్య దూమ్ ధాం గా ఎల్లమ్మ బోనాల వేడుక వైభవంగా కొనసాగింది. ఈ ఎల్లమ్మ బోనాల ఉత్సవ వేడుకల్లో గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి..

శేరిలింగంపల్లి ఏప్రిల్ 2 అక్షరం ప్రతినిధి: గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకోని శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి "శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం సభ్యులు" ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలను ఏకంచేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. గోల్కొండ కోటను జయించిన చరితార్థుడికి తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని, ట్యాంక్ బండ్ పై ఆయన భారీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. తద్వారా భావితరాలకు సర్దార్ సర్వాయి పాపన్న ఔన్నత్యాన్ని వివరించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్, మెయిన్, యూత్ కమిటి సభ్యులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -02 అక్షరం న్యూస్: రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.
మంగళవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఓదెల మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. రేషన్ షాప్ నంబర్ 20ని తనిఖీ చేసినప్పుడు 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలలో తేడా ఉన్నట్టు గుర్తించి , ఈ రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలించినట్టుగా భావించి తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం కేసు రిజిస్టర్ చేసి కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

అసోసియేషన్ సభ్యులను సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి హఫీజ్పేట్ డివిజన్ ఏప్రిల్ 2 అక్షరం ప్రతినిధి: హఫీజ్పేట్ డివిజన్ లో ప్రజయ్ సిటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జరిగిన ఎన్నికల్లో ప్రెసిడెంట్ గోలి శ్రీనివాస్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్, పి రామేశ్వర్ రెడ్డి. జనరల్ సెక్రటరీ, బి శ్రీ రామ కృష్ణ, జాయింట్ సెక్రటరీ కె.రవీందర్(కేబుల్ రవి), ట్రెజరర్ ఎ.సీతారామోహన్ గెలుపొందిన సందర్భంగా హఫీజ్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది
నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీకి అభినందనలు తెలపడం జరిగింది.

రామగుండం పోలీస్ కమీషనరేట్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన సీపీ

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల వెలుసుబాటు కోసం బాధితులు నేరుగా ఫిర్యాదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ రామగుండం కమిషనరేట్‌లోనే ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం రామగుండం కమీషనరేట్ లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు,బాధితులకు సత్వర సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగింది అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పర్యవేక్షక అధికారిగా ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి,01 హెచ్‌సీలు, 07 మంది కానిస్టేబుళ్లు ఉంటారు.ఈ బృందం సైబర్ బాధితులకు సత్వర సహాయం అందించడం,సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేయడం,దర్యాప్తు చేయడం నేరస్థులను అరెస్టు చేయడం జరుగుతుంది అన్నారు.ఈ స్టేషన్‌లో రూ.లక్ష నుంచి అంతకన్నా ఎక్కువగా సైబర్ నేరాలకు గురైతే ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. బాధితులు చేసిన ఫిర్యాదుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామని, రూ.లక్ష కన్నా తక్కువగా ఉన్న సైబర్ నేరాలపై బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని సైబర్ క్రైమ్ సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930కి కాల్ చేయడం లేదా www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్, సైబర్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు దీక్షను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది

వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/ ఏప్రిల్ 2 అక్షరం న్యూస్: మండలంలోని,బుధరావుపేట గ్రామంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ

- కాంగ్రెస్ పాలనలో సంక్షోభం వైపు నడుస్తున్న క్రమంలో నేడు 3 గంటలకు జిల్లా కలెక్టర్ వరంగల్ కి బీఆర్ఎస్ పార్టీ తరపున వినతి పత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది.
- రైతులు రెండు పద్దతుల్లో పంట నష్టపోవడం మనం చూస్తున్నాము.
- సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువచ్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వాన్ని బధనామం చేసేటువంటి దుష్ప్రచారానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సెల్ఫ్ గోల్ అయ్యింది.
- ప్రాజెక్టులు అందుబాటులో ఉన్న నీళ్లు సరిపడా ఉన్న నీళ్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది.
- చెరువుల్లో, కాలువల్లో సరిపడా సాగు నీళ్లు లేవు.
- లో వోల్టేజ్ సమస్య వల్ల మళ్లీ మోటార్లు కాలిపోవడం ప్రారంభమైంది.
- నర్సంపేట నియోజకవర్గంలోని పాకాలకు 100 శాతం నీళ్లిస్తా అన్నారు కాంగ్రెస్ నాయకులు, కానీ ఇప్పుడు తప్పించుకొని తిరుగుతున్నారు.
- నియోజక్షవర్గంలో 70 శాతం పంట మాత్రమే మనకు కనిపిస్తుంది, 30 శాతం పంట కనుమరుగైపోయింది.
- కాంగ్రెస్ నాయకుల ఆలోచన లేని మాటల వల్ల, పాకాల ఆయకట్టు రైతులు ఆందోళనపడి, అనుమానపడి ఉన్న నార్లను కూడా ఎండబెట్టుకునే పరిస్థితి ఏర్పడింది.
- ఒక్కసారి కూడా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరుపలేని, పరిణితి లేని స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డి దీనికి పూర్తి బాధ్యత వహించాలి.
- మన నర్సంపేటకు సాగునీరు సమృద్ధిగా రావడం కోసం గతంలోనే డి బి ఎమ్ 38, 40, 48 కాలువల దగ్గర క్రాస్ రెగ్యులేటర్లను నిర్మించడం కోసం కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగింది.
- తద్వారా ఎప్పటికి చెరువుల్లో, కాలువల్లో నిండుగా నీరు ఉండేది.
- నీళ్లు ఇచ్చినట్టే ఇచ్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలి.
- గతంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున రెండు దఫాల కింద రూ.50 కోట్ల రూపాయల విలువైన చెక్కులను అందచేసింది బీఆర్ఎస్ పార్టీ.
- అంతేకాని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కానీ, కరెంట్ లేక, సాగునీరు లేక రైతులు ఏనాడు నష్టపోలేదు.
- గత సంవత్సరం నర్సంపేటలో రెండో పంట విస్తీర్ణం ఎంతో? దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు రేపు ఉదయం ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలి.
- ఈ సంవత్సరం ఎండకాలం యాసంగి పంటకు సంబంధించి సాగు విస్తీర్ణం, ఏ పంట, ఎన్ని ఎకరాలలో ఉందో దమ్ముంటే చెప్పాలి.
- బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుని నాలుగు నెలల్లోనే ప్రజలు తేడాను గ్రహించారు..
- కాంగ్రెస్ పార్టీ మాట నమ్మి నాట్లు వేసి నీరందక ఎండిపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని వ్యవసాయ శాఖ సర్వే చేయించి యుద్ధ ప్రాతిపదికన రైతులకు అందించాలి..
- ఏప్రిల్ 6 లోపు సర్వే చేయించి నష్టపరిహారాన్ని అందించనిచో తదుపరి బిఆర్ఎస్ పార్టీ రైతు పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తుంది..
- ఎన్నికల మైనిఫెస్టోలో చెప్పిన ప్రకారం వరి ధాన్యం క్వింటాల్ కు ప్రభుత్వ మద్దతు ధర 2183/- కు అదనంగా 500 రూపాయల బోనస్ కలుపుకొని 2683/- ధరతో ప్రభుత్వం ఇవ్వాలని, అదేవిధంగా మొక్కజొన్న క్వింటాల్ కి ప్రభుత్వ మద్దతు ధర 1870/- కి ఆదనంగా 330 రూపాయల బోనస్ తో కలుపుకొని 2200/- రైతులకు చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో పేర్కొంది.
- ఇప్పటివరకు రైతుబంధు, 2 లక్షల రుణమాఫీ కూడా ఇవ్వలేని పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది..
- ఈనెల 6వ తారీకు నిర్వహించే లి"రైతు దీక్ష"లి ని అన్ని మండలాల రైతులతో సమన్వయం చేసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఈ సమావేశంలో ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి, నర్సంపేట వ్యవసయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆర్ ఎస్ ఎస్ కన్వీనర్, మాజీ సర్పంచ్ లు, గ్రామ పార్టీ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు..

- సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ అశోక్

ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: గంజాయి,గుడుంబా,వంటి నిషేధిత మత్తు పదా ర్థాలకు అలవాటు పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని వెంకటాపురం ఎస్ఐ ఆర్.అశోక్ అన్నారు.మండల పరిధిలోని రాచపల్లి గ్రామపంచాయతీ కర్రవాని గుంపు గిరిజన గ్రామంలో మంగళవారం ఉదయం పోలీసులతో కలిసి కార్డెన్ సెర్చ్ మరియు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి పలు విషయాలపై వారికి అవగాహన కల్పించారు.చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా యువకులు ఉన్నత చదువులపై శ్రద్ధ వహించాలని అన్నారు.ఉద్యోగాన్వేషణలో ఉన్న వారికి పోలీస్ శాఖ నుండి ఎటువంటి సహాయ సహకారాల నైనా అందిస్తామని అన్నారు. గంజాయి,గుడుంబా,బెల్లం,పటిక వంటి వాటిని సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.యువత కోడి పందేలు,పేకాట వంటి జూదాలకు అలవాటు పడి వ్యసన పరులు కావొద్దని అన్నారు.అటు వంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు.ప్రేమ పేరుతో చిన్న వయసులో బాల్య వివాహం చేసుకొని భవిష్యత్ పాడు చేసుకోకుండా పొక్సో చట్టం గురించి అవ గాహన కల్పించారు.అడవి జంతువుల వేట కోసం ఉచ్చులు,కరెంటు పెట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.సైబర్ నేరస్థుల వలలో పడకుండా ఆన్లైన్ మోసాల గురించి వివరించారు.ప్రభుత్వ నిషేధిత విప్లవ సంఘాలకు,పార్టీలకు సహక రించవద్దని అన్నారు.సంఘాలకు సంబంధించిన వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరించిన.. లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగి న వెంటనే పోలీస్ శాఖ వారికి సమాచారం ఇవ్వ వలసిందిగా గ్రామస్తులకు సూచించారు.సమా చారం ఇచ్చిన వ్యక్తుల వివరములు గోప్యంగా ఉంచుతామని ఎస్ ఐ ఆర్ అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ జవాన్లు,సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం.
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: రామగుండం పోలీస్ కమిషనరేట్ అర్మ్డ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ టి.మధు పీసీ .352 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య లత ,కుమారుడు సాయి చరణ్ లకి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000 (ఎనిమిది లక్షల రూపాయల) చెక్ ను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ)తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు,వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్ ,ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఐ హెూం గార్డ్స్ మల్లేశం, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పంప్ సెట్టు మరమ్మత్తు కారణంగా నీటి సరఫరాకు అంతరాయం

- రోజు విడిచి రోజు నీటి సరఫరా
- నీటిని పొదుపుగా వాడుకోండి
- కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: మిషన్ భగీరథ మురుమ్మార్ పంప్ సెట్ మరమ్మత్తు పనుల కారణంగా రామగుండం నగరంలో ఈరోజు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ రోజు సరఫరా చేయవలసిన ప్రాంతాలకు రేపు, అలాగే రేపు సరఫరా కావలసిన ప్రాంతాల్లో ఎల్లుండి నీటి సరఫరా జరుగుతుంది. కావున ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరుతున్నాం.

వార్షిక ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యసాధనకు తమ వంతు కృషి చేసిన సెక్యూరిటీ సిబ్బందిని.. అభినందించిన సెక్యూరిటీ ఆఫీసర్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: ఆర్.జి-1 ఏరియాలో లక్ష్య సాధనకు వార్షిక ఉత్పత్తి ఉత్పాదకతా రవాణా లో తమ వంతుగా కృషి చేసిన ఆర్ జి 1 సెక్యూరిటీ సిబ్బందిని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి అభినందించారు.

మంగళవారం ఆర్జీ-1 జియం కార్యాలయంలో ఆర్జీ-1 లోని సెక్యూరిటీ ఆఫీసర్ రూమ్ లో ఓసిపి 5 చెక్ పోస్ట్, 2 ఏ జంక్షన్ చెక్పోస్ట్ లో 30.03.24 రోజున లక్ష్య సాధనకు వార్షిక ఉత్పత్తి ఉత్పాదకతా లో భాగంగా 558 అవుట్ ఫుట్ లారీ రవాణా లో తోడ్పడిన సెక్యూరిటీ సిబ్బందికి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ చేతుల మీదుగా స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేసినారు. రవాణా ఉత్పత్తిలో కృషి చేసిన సెక్యూరిటీ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్స్ శ్రీ ఉమేష్,అక్బర్,జమదర్ బోయిన ఓదెలు, ఆఫీస్ సూపర్డెంట్ భాస్కర్,రమేష్,ఎం తిరుపతి రాధాకృష్ణ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జాబ్ మేళా

పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 02 అక్షరం న్యూస్: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో 05/04/2024 శుక్రవారం రోజున ఉదయం 9:30 గ%శీ%" లకు క్యాంపస్ డ్రైవ్ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది ప్రముఖ కంపెనీలు విప్రో ఐడిబిఐ బ్యాంక్ జీకే సాఫ్ట్ సొల్యూషన్స్ టీం లీజ్ డిజిటల్ మరియు యన్నిక్ టెక్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో చదివే తృతీయ సంవత్సరం బిఎస్సి బీకాం విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరు అని తెలియజేశారు వివరాలకు గాయత్రి డిగ్రీ మరియు పి.జి.కళాశాల క్రిస్టియన్ కాలనీ పెద్దపల్లి. వివరాలకు సంప్రదిరించగలరు సెల్ నంబర్ 8309594634,9533166174.

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వ వర్ధంతి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 2(అక్షరం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి పురస్కరించుకొని జై గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులచే ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ తెలిపారు.జై గౌడ మహిళా జిల్లా సంఘ సభ్యులచే వర్ధంతి కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ ఎస్.కల్పన భాస్కర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు తమటం వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు.మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి కూడా మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన సామాజిక వర్గ నాయకులని, పోరాటయోధుడని గౌడ కులస్తులకు విశేషంగా సేవలందించారని అన్నారు. గోల్కొండ కోటపై బహుజన జండా ఎగురవేసి,బహుజన రాజ్య స్థాపనకు సైన్యమును తయారు చేసిన మొదటి యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్అని,ఆయన వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్,సుదర్శన్ గౌడ్,లచ్చ గౌడ్,రమేష్ గౌడ్,నరేష్ గౌడ్,రంజిత్ గౌడ్, అల్వల వెంకటస్వామి గౌడ్,శంకర్ గౌడ్,జ్యోతి,నిర్మల , స్వప్న,యశోద, సునీత, దివ్య సువర్ణ,లక్ష్మీ,మాధవి,సుమతి చంద్రకళ గౌడ కులస్తులు, సంఘం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

నంది పురస్కార అవార్డు దక్కించుకున్న ఆయచితుల జితేందర్....!

- 17సంవత్సరాలుగా విద్యారంగంలో ఉంటూ విద్యార్థులకు విద్యా బోధించడం జరుగుతుంది.
- తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తానని,పేద పిల్లలకు ఆర్థిక సాయం తో పాటు ఉచిత విద్య అందించడంలో ముందు ఉంటాడు.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 02 (అక్షరం న్యూస్): శిఖర ఆర్ట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న ,రాణిస్తున్న ప్రతిభా వంతులను తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసి వారికి నంది ప్రతిభా పురస్కారాలు - 2024 రవీంద్ర భారతిలో సోమవారం ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా మన వేములవాడ కు చెందిన అయాచితుల జితేందర్ రావు గత 17సంవత్సరాలుగా విద్యారంగంలో గీతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో గీతా జూనియర్ కళాశాల మరియు వైష్ణవి డిగ్రీ కళాశాలను నిర్వహిస్తూ చాలా మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ ,ఎందరో విద్యార్థులను వారి అభ్యున్నతి కి పాటుపడుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినందుకు నంది పురస్కారంతో సత్కరించింది.ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తానని,పేద పిల్లలు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వారికి ఆర్థిక సాయం తో పాటు ఉచిత విద్య అందిస్తానని, విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా విశిష్ట అతిథిగా దైవాజ్ఞ శర్మ, ముఖ్యఅతిథిగా కథా రచయిత జేకే భారవి, సభాధ్యక్షులు రంగస్థల నటులు ఉమామహేశ్వర్,ఆర్గనైజర్ ఉప్పులేటి నవీన్,విష్ణు, అశోక్,బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

జీడికే ఓసిపి 5 2023- 24 సంవత్సరానికి గాను ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు ఉద్యోగులను అభినందించిన జిఎం

- జియం చింతల శ్రీనివాస్ ను సన్మానించిన ఓసి 5 అధికారులు ఉద్యోగులు కార్మికులు.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: జీడికే ఓసీపీ 5 లో 2023- 24 సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తిని సాధించినందుకు గాను మంగళవారం రామగుండం ఏరియా1జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఓసిపి 5 అధికారులను సూపర్వైజర్ లను కార్మికులను అభినందించినారు..ముందుగా జీడికే ఓసీపీ 5 అధికారులు కార్మికులు జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ని పూలే బోకే శాలువాతో సన్మానం చేసినారు. జిఎం మాట్లాడుతూ ఓసీపీ 5లో నిర్దేశించిన 30 లక్షల టన్నుల ఉత్పత్తికి గాను 35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినందుకు చాలా ఆనందంగా ఉందని కార్మికులు అందరూ సహాయ సహకారాలతో సాధించామని అన్నారు. తధనంతరం అధిక ఉత్పత్తి సాధనలో కృషి చేసిన ఆరుగురికి క్యాష్ అవార్డు జనరల్ మేనేజర్ చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కే. చంద్రశేఖర్, సీఎం ఓ ఏ ఐ ఎస్ సి సి ఎల్ బ్రాంచ్ వైస్

ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్,డీజీఎం రామస్వామి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వి రావు,కాలిరీ మేనేజర్ అనిల్ గాబలే, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోశం,ఏరియా వైస్ ప్రెసిడెంట్ మదన మహేష్ ,ఓసి 5 పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జూన్ 10 నాటికి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలి
- ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణ నమూనా రూపొందించాలి
- అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రత్యేక బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలి
- అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు,సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -02 అక్షరం న్యూస్: ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను మెరుగుపరచడానికి పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆదర్శ కమిటీలు సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇకపై అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రధానోపాధ్యాయులు , స్థానిక గా మహిళా సంఘం సభ్యులు కలిసి అమ్మ ఆదర్శ కమిటీలుగా రూపొందించామని అన్నారు.

ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు నిర్ణయం తీసుకున్నమని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా , తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి జూన్ 10 నాటికి మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పాఠశాల యొక్క నమూనాను ముందస్తుగా ఒక కాగితం పై రూపొందించుకోవాలని, పాఠశాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని, పాఠశాలలో ఉన్న ఓపెన్ గ్రౌండ్, ఆట స్థలాలు డిస్ట్రబ్ చేయకుండా నూతన భవనాల నిర్మాణం ప్రణాళిక ఉండాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, ఒక పాఠశాల నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేసి మహిళా సంఘాలకు డెమో లా వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.

అమ్మ ఆదర్శ కమిటీల వద్ద 25 వేల రూపాయల నిధులు అందుబాటులో ఉంటాయని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల కోసం ఖర్చు చేయవచ్చని, 25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు యూనిఫామ్ సైతం మహిళా సంఘాలలో టైలరింగ్ ప్రావీణ్యం ఉన్న వారిచే కుట్టించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఓ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత దృశ్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

- అవసమైతే తప్ప బయటకు రావద్దు, వీలైనంత వరకు ఇంట్లోనే ఉండండి
- మధ్యాహ్నం 1 2:00 నుండి 03:00 గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలి....
- ఆల్కహాల్, టీ, కాఫీ మరియు కార్బోనేటేడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండాలి
- ఎవరైనా ఎండ దెబ్బకు గురైతే 108 కి కాల్ చేయండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్: శిరీష

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్.02/ అక్షరం న్యూస్: ఎండల తీవ్రత దృశ్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష సూచించారు. వడ దెబ్బ నివారణ ప్రతిఒక్కరు వైద్య ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని కోరారు. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఎండాకాలంలో సరిపడా ద్రవాలు తీసుకోవడం మంచిదని దాహం వేయకపోయినా, వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలని, దాహం డీహైడ్రేషన్ కి మంచి సూచిక కాదని పేర్కొన్నారు. ప్రయాణించేటప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని , ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓ.ఆర్.ఎస్) ఉపయోగించాలని, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలను కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలని అన్నారు. సన్నని వదులుగా, లేత రంగులో ఉండే కాటన్ దుస్తులను ధరించాలని, సూర్యరశ్మి నేరుగా బహిర్గతమయ్యే సమయంలో గొడుగు, తలకు టోపీ, టవల్ మరియు ఇతర సాంప్రదాయ తలపాగాను ఉపయోగించాలని సూచించారు . వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, శిశువులు మరియు చిన్న పిల్లలు , గర్భిణీ స్త్రీలు , ఆరుబయట పనిచేసే వ్యక్తులు, మానసిక వ్యాధి ఉన్న వ్యక్తులు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు చల్లటి వాతావరణం నుండి వేడి వాతావరణానికి వచ్చే వ్యక్తులు వడగాలుల సమయంలో బయట వారి శరీరాలు వేడికి అలవాటు పడటానికి ఒక వారం సమయం పడుతుందని, దీనికోసం పుష్కలంగా నీరు త్రాగాలని ,వీలైనంత వరకు చల్లటి ప్రాంతంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 1 2:00 నుండి 03:00 గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలని, మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శారీరక కష్టంతో కూడిన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అధిక శరీర ఉష్ణోగ్రత మరియు ఏదైనా అపస్మారక, గందరగోళం, లేదా చెమటలు పట్టకపోవడం ఎవరిలోనైనా కనిపిస్తే వెంటనే 108 కి ఫోన్ చేసి సరైన సమయంలో వైద్య సహాయం అందించాలని కోరారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి...!

- వేములవాడ ఏఆర్ఓ, ఆర్డీఓ రాజేశ్వర్.
- స్వీప్ ఆధ్వర్యంలో వేములవాడలో 5కే రన్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 02 (అక్షరం న్యూస్): భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఏఆర్ఓ (అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి) వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ పిలుపు నిచ్చారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు లి(స్వీప్ సిస్టమెటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్)లి ఆధ్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలో 5కేరన్ ను తెలంగాణ చౌక్ నుంచి తిప్పాపూర్బస్టాండ్ దాకా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ మాట్లాడారు. వోటర్ హెల్ప్ లైన్ యాప్(వి హెచ్ ఏ) లో అందుబాటులో ఉన్న సేవలు, ఓటు హక్కు నమోదుకు అర్హత వయసు, ఆన్లైన్, ఆఫ్ లైన్ లో ఓటు హక్కు ఎలా నమోదు చేయాలి, ఫారం నెంబర్ 6 వినియోగం, ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు 18 సంవత్సరాల వయసు నిండిన వారు ఓటును నమోదు చూసుకోవాలని సూచించారు. ఓటు హక్కు నమోదులో తరచూ చేసే తప్పులు ఎలా నివారించాలి. తదితర అంశాల పై వివరించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ఓటు హక్కు వినియోగించు కునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ 5 కే రన్ లో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి రాందాస్, వేములవాడ నియోజక వర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు, పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు: ఎంపీ నామ

- పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి..
- ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి.
- రైతు సమస్యలపై నామ నేతృత్వంలో కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ ఎస్ ప్రతినిధి బృందం

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): ప్రజలు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గౌతమ్ ను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాగు , సాగునీటి ఎద్దడితో ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని గతంలో ఎన్నడూ లేని దుస్థితి నేడు దాపురించిందని అన్నారు .సమస్యను పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికి అయినా సిద్ధమని నామ స్పష్టం చేశారు సాగునీరందక చేతికి వచ్చిన పంట ఎండిపోయిందని, వరి , మొక్కజొన్నకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రతి ఎకరాకు రూ.25 000 చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు .బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటించి వరి, మొక్కజొన్న తదితర పంటలు బాగా నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సత్వరమే రైతులకు పరిహారం చెల్లించే విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు ఈ సందర్భంగా నామ వెల్లడించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరావు , మదన్ లాల్, బెల్లం వేణు ,బాణాల వెంకటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి వెంకట రామారావు, జడ్పిటిసి తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతరావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెనరమేష్ , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్నాకర్ ,సర్పంచుల సంఘం నుంచి అధ్యక్షులు కన్నేబోయిన కుటుంబరావు , మండల నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నటువంటి వారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి మంచి జ్ఞానాన్ని ఆర్జించారని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా మండలం ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజినబోయిన రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైరా ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజినబోయిన రామకృష్ణ అభ్యర్థన మేరకు పాఠశాలకు మైక్ సెట్ బహూకరిస్తున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడినారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖానాపురం గ్రామానికి నా చిన్ననాటి నుండి ఎంతో అనుబంధం ఉందని మా తండ్రి వెంకట్ రెడ్డి ఈ గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలు అందించారని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అంటే తనకు ఎంతో ఇష్టమని వారి అభివృద్ధికి తాను సహకరిస్తానని తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేటి తరానికి ఆస్తులు ఇవ్వలేకపోయినప్పటికిని వారిని ఉన్నత చదువులు చదివించడంతో వారి అభివృద్ధికి భావి భారత నిర్మాతలు అవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు బాధ్యులు తాటికొండ రాము, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్కే. జరీనా, బి.రాము, వి. బిక్షరావు, గ్రామస్తులు షేక్ మౌలాలి, షేక్ ఖాదర్ బాబా, షేక్ హీన, తోట నాగమణి, తాజుద్దీన్ తల్లితండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు డాక్టర్ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక్కో సైబర్ వారియర్

- సైబర్ బాధితులకు అందుబాటులోకి మెరుగైన సేవలు
- సైబర్ వారియర్స్ కు ఫోన్లు,సిమ్ కార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.02/ అక్షరం న్యూస్: సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక్కో సైబర్ వారియర్ ను నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు మరియు సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 28 మందిని నియమించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ,%చీజ్రా% పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని, సైబర్ నేరాల బారిన మోసపోయి ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలియజేసారు. కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్స్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ జితేందర్, సైబర్ సెల్ సభ్యుడు శ్రావణ్ మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ యేసుక్రీస్తు మార్గాలను అనుసరించాలి...

- వినోబా నగర్ రాజ్యసవార్త పండగల్లో పాస్టర్లు పరంజ్యోతి, అజయ్ బాబు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): మానవాళి మనుగడ కోసమే యేసుక్రీస్తు ఈ లోకానికి సజీవుడై వచ్చాడని, ప్రతిఒక్కరూ ఆయన చూపిన ప్రేమ, శాంతి, దయా, కరుణ మార్గంలో నడవాలని పాస్టర్లు ఎం పరంజ్యోతి, ఎం అజయ్ బాబు సూచించారు. సోమవారం రాత్రి జూలూరుపాడు మండలం వినోభా నగర్ గ్రామంలో సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడురోజుల పాటు జరిగే పండగల్లో తొలిరోజు జరిగిన ఆరాధనలో వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం మనం కూడా మారుమనసు కలిగి ఉండాలని సూచించారు. పాపాల నుండి విముక్తి పొందాలంటే మారుమనస్సు కలిగి ఉండాలన్నారు. యేసుక్రీస్తు సూచించిన ఆజ్ఞల ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. తొలిరోజు పండుగకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరయ్యారు. అంతే కాకుండా మంగళవారం, బుధవారం కూడా పండుగలు నిర్వహించడం జరుగుతుందని, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆసుపత్రిలోప్రసవాల సంఖ్యను పెంచాలి

- రఘునాథపల్లి ఆసుపత్రి తనిఖీ చేసిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 2: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సీకి వైద్య సేవల నిమిత్తం వస్తున్న ప్రజల పట్ల వైద్య సిబ్బందితో పాటు ల్యాబ్ టెక్నిషియన్ వ్యవహరిస్తున్న తీరును. ఆస్పత్రి రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లడుతూ పిహెచ్సీలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచడానికి వైద్య సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన అన్నారు, ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ హరీష్ రాజ్,ప్రోగ్రామ్ ఆఫీసర్ మహేందర్,టీబీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అశోక్ కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, ఆయుష్ వై ద్యాధికారి రజియా సుల్తానా, వైద్య సిబ్బందిబిక్కు నాయక్,పాండరీ, విష్ణువర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

సర్వాయి పాపన్న వర్ధంతి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్), ఏప్రిల్ 2: మూడున్నర శతాబ్దాల క్రితమే బహుజనుల రాజ్యాధికారం కోసం మొఘల్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన సర్వాయి పాపన్నకు పురుడు పోసిన మండలంలోని ఖిలాషాపూర్ పోరుగడ్డలో ఆయన వర్ధంతి సందర్భంగాపాపన్న విగ్రహానికి బీజేపీనాయకులుమంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యకుడు పుప్పాల వేణుకుమార్, రంజిత్, మంద వెంకటేషం, రంగు రాజశేఖర్, రాజ్కుమార్, గాదె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాహ్ నీటిని జీవానికి ఆధారం మరియు మూలంగా ప్రకటించాడు దివ్యఖురాన్

- ఖిద్మతే ఇన్సానియత్ సొసైటీ ఆధ్వర్యంలో రామవరం మాత శిశు ఆసుపత్రిలో చలివేంద్రం ఏర్పాటు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.02 / న్యూస్: అల్లాహ్ నీటిని జీవానికి ఆధారం మరియు మూలంగా ప్రకటించాడని ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇబ్రహీం మరియు వైస్ ప్రెసిడెంట్ హఫీజ్ జలీల్ అన్నారు. ఎండల వల్ల ఆసుపత్రికి వచ్చే ప్రజలు మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవద్దనే ఉద్దేశ్యంతో ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ చలి వేంద్రాన్ని ఆర్.ఎం.ఓ వీరబాబు చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఖిద్మతే ఇన్సానియత్ ఆధ్వర్యంలో కొత్తగూడెం లోని రెండు ప్రభుత్వ ఆసుపత్రులలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని , ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమం మోడ్రన్ ఇక్ర స్కూల్ ప్రిన్సిపల్ షేక్. బాసిత్ సొసైటి సభ్యుల అజీజ్, గౌస్, ఇర్ఫాన్, ఖదీర్, సలీం, మోయిన్, సాదిక్, తౌసిఫ్, షఫీ ,అక్బర్ మరియూ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక నిల్వలు సీజ్

ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: వెంకటాపురం గ్రామ శివారులోని కంకలవాగు వద్ద అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక నిల్వ లను తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ మంగళవారం సాయంత్రం సీజ్ చేశారు.సమాచారం అందు కున్న ఆయన తన సిబ్బందితో కలిసి ఆప్రాం తాన్ని పరిశీలించారు.కొద్ది రోజుల నుండి గోదా వరి ఉపనది నుండి అనుమతులు లేకుండా ఇసుక తరలించి వంతెన నిర్మాణం కోసం గుత్తే దారు నిల్వ ఉంచారు. స్థానికుల సమాచారం మేరకు దాడులు జరిపగా బాధ్యులు ఎవరు జవాబు ఇవ్వలేదు.ముగ్గురు పంచులు,సాక్షుల సమక్షంలో ఇసుక నిల్వవలను సీజ్ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.నిల్వ గావించిన ఇసుక సుమారు 120 ట్రాక్టర్లుగా గుర్తించారు.దాని విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఉప తహశీల్దార్ మహేందర్,యుడిసి సమ్మయ్య,ఆర్ ఐ మల్లయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్సూర్ తండా హెచ్ఎం అన్నపూర్ణ సస్పెండ్..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): తల్లాడ మండలంలోని మల్సూర్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణపై సస్పెండ్ వేటు పడింది. పాఠశాల ఆవరణలో అనుమతి లేకుండా గ్రామపంచాయతీ భవనం నిర్మించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఎటువంటి అనుమతి తీసుకోకుండా భవనాన్ని నిర్మించడంతో హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమెతోపాటు మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు కూడా తీసుకోవాలని ఆనాడు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మరికొన్ని రోజుల్లో మరో కొంతమందిపై వేటుపడే అవకాశం ఉంది.

ఘనంగా పున్నాగ పూలు పుస్తకావిష్కరణ..

ఖమ్మం తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): బాలసాహిత్య వేదిక కన్వీనర్ కోండ్రు బ్రహ్మం సంపాదకత్వంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్సి కాలనీ బాలబాలికలచే రాయబడిన కథల సంకలనం పున్నాగ పూలు పుస్తకాన్ని డిఇఓ సోమశేఖర శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగిన సృజనను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల ఈ కృషి విస్తృతంగా జరుగుతోందన్నారు. పుస్తక సంపాదకులు కోండ్రు బ్రహ్మాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావ్‌ని, దాతలు పూనాటి వెంకటేశ్వర్లు, నారాయణరావును అభినందిస్తున్నానన్నారు. ప్రపంచ పిల్లల పుస్తక దినోత్సవం ఆవిష్కరణ జరగడం గొప్ప విషయమన్నారు. కథలంటే పిల్లలకు చాలా ఇష్టమని, ఇందులో వారి ఊహాశక్తి అద్భుతంగా ఉందని అన్నారు. 39 మంది బాలబాలికలు కథలు రాయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తొలుత కవిత్వ సం కలనం తొలిజల్లు, ఇప్పుడు కథల సంకలనం పున్నాగ పూలు రావడం చాలా హర్షనీయమన్నారు. మరిన్ని సంకలనాలు ఈ పాఠశాల నుండి రావాలని ఆశిస్తూ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని ప్రముఖ బాలసాహితీ వేత్త కన్నెగంటి వెంకటయ్య సమీక్ష చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు కొమ్మవరపు కృష్ణయ్య,గద్దపాటి శ్రీనివాసు, షఫీ, సుజాత, కొల్లు వెంకటేశ్వరరావు, జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, టీజీవో నాయకులు నయీమ్ పాషా, పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యా, తిరుపతమ్మ, శ్రీదేవి, వై వి ,శశికళ ,కమల ,ఉస్మాన్ అలీ, శ్రీరామ్మూర్తి, జయపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ గా అచ్చా....

- అభినందనలు తెలిపిన పలువురు పార్టీ శ్రేణులు

భద్రాద్రికొత్తగూడెం, పినపాక,ఏప్రిల్02 (అక్షరంన్యూస్): యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా పినపాక మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన అచ్చ నవీన్ నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ యువజన సోషల్ మీడియా అధ్యక్షులు మను జైన్ అధికార ప్రకటన చేసారు.ఇదివరకే యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించగానే అధిష్టానం గుర్తించి కో కన్వీనర్ గా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అచ్చా నవీన్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి, తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని ప్రతి ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి గడప తొక్కి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. అచ్చా నవీన్ నియామకం పట్ల యువజన,సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు,నియోజకవర్గ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నారాయణలో ప్రతిభ కనబరిచిన జనగామ బ్రాంచి విద్యార్థులు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 2 : అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సీనప్స్ పోటీ పరీక్షల్లో తెలంగాణలోని నారాయణ విద్యాసంస్థలకు 113 ర్యాంకులు సాధించింది. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జనగామ జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎల్.సాయితేజ(7వ ర్యాంకు, 18వ ర్యాంకు), ఎన్. హర్షిత (19వ ర్యాంకు) బహుతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్?రెడ్డి సమక్షంలో జనగామ జిల్లా విద్యార్థినీ విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీజీఎం రిజ్వానా, ఆర్ఐ వేణుకుమార్, ప్రిన్సిపాల్? రిగ్నమ్ బిస్వా, ఏడీ విక్రమ్?పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం గోపాల్?రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతీ కాంపిటీటివ్?పరీక్షల్లో ముందంజలో ఉంటారని, చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే నారాయణసంస్థల ప్రధాన లక్ష్యమని అన్నారు. మొదటి నుంచి విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు ప్రతీ విద్యాసంవత్సరం ఐఐటీలో గాని, మెడికల్?గాని నారాయణ విద్యాసంస్థల విద్యార్థులే ఎక్కువగా ర్యాంకులు సాధించడానికి ఇలాంటి దోహదపడుతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించడంతోపాటు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు..

- శాలువతో సన్మానించి అభినందించారు...

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నేరెళ్ల శ్రీనివాసరావును తెలంగాణా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుల డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాస్ రావ్ గౌడ్ (ఆర్థో పెడిక్) , జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ప్రవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్సరమేష్ గౌడ్ , గోపా ఉపాధ్యాయులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , గౌడసంఘ నాయకులు కృష్ణ గౌడ్ , ఉపేందర్ గౌడ్ , పామర్తి నాగేశ్వరావు గౌడ్ , తోట వెంకటేశ్వర్లు గౌడ్ , ఎరకల కోటి గౌడ్ , ఆలూరి నరేందర్ గౌడ్ తదితరులు కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు . బార్ అసోసియేషన్ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు .

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గుట్ట అభివృద్ధి కోసం కృషి చేస్తా..

- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్/సైదాపూర్,ఏప్రిల్02(అక్షరం న్యూస్): మండలంలోని సర్వాయిపేట పరిసర ప్రాంతంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గుట్ట ను పర్యాటక కేంద్రం కోసం సీఎం దృష్టి కి తీసుకెళ్ళి అభివృద్ధి కోసం కృషి చేస్తానని బిసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా సర్వాయిపేట మహ్మదాపూర్ గ్రామల నడుమ ఉన్న సర్వాయి పాపన్న గుట్ట మీద ఉన్న పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నియంతృత్వపోకడలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడని ఆయన స్ఫూర్తి తో సమాజంలో మార్పు కోసం మన భాధ్యత నెరవేర్చాలని,నియంతృత్వ ప్రభుత్వాన్ని ప్రజలు మార్పు చేశారని,గతంలో పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి సర్వాయి పేట పాపన్న గుట్టను సందర్శించారని,మంత్రిగా మండల ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్ళి ఇక్కడ కావాల్సిన అవసరాలు,అభివృద్ధి కోసం కృషి చేస్తామని,ఇక్కడి గుట్టలను,గతంలో మీరు కాపడుకున్నట్లుగనే ఇప్పుడు కాపాడం జరుగుతుందని,గుట్టల మీద ఎలాంటి కమర్షియల్ ఆలోచనలు లేవని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న పాపన్న స్ఫూర్తి తో పాపన్న వారసుడిగా సామాజిక న్యాయం కోసం,భవిష్యత్ తరాలకు పాపన్న ఆనవాల్లు తెలిసెట్లుగా చేయాల్సి ఉందని అన్నారు.అనంతరం గొడిశాల గ్రామ వాసి ఇటీవల మృతి చెందిన వీర జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంత సుధాకర్,ఎంపిటిసిలు చాంద్ పాషా,అరుణ మల్లయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటీసి గుండారపు శ్రీనివాస్, ఊసకోయిల రాఘవులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపెల్లి కిష్టయ్య, రాజిరెడ్డి, రమేశ్, రవీందర్, మల్లేష్,రాజు,శ్రీనివాస్,యాదగిరి,రఘు,రవి,వెంకటేశం,రాకేష్,సందీప్, గౌడ సంఘాల ప్రతినిధులు కలర్ సత్తన్న గౌడ్,మహేందర్ గౌడ,అనిల్ గౌడ్,రవీందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించండి...

- మాచర్ల భారతి

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): తల్లాడ స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తి విఘాతం కలిగిస్తు స్వతంత్ర సంస్థలైన ఈడీ సిబిఐ ఐటి సంస్థలను తమ జేబు సంస్థలు గా ఉపయోగించుకుంటుందని అన్నారు. ప్రజల సొమ్మును కార్పొరేటర్ కట్టబెడుతూ ఉందని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కారుచౌకగా కట్టబెడుతుందని ఎలక్ట్రోరల్ బ్రాండ్ల పేరుతో క్విడ్ ప్రో ప్రోత్సహిస్తుందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని అన్నారు. అ ప్రజాస్వామిక విధానాన్ని అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రపంచ స్థాయిలో వ్యతిరేకత వస్తుందని ప్రజా సమస్యలను పరిష్కరించకుండా దేశ భక్తి పేరుతో పౌరసత్వాన్ని ముందుకు తీసుకొస్తుందని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందుకే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని ఇండియా కూటమిని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడు కావాల్సిన బాధ్యత ప్రజాస్వాంకవాదులుగా మనపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా నాయకులు తాతా భాస్కర్ రావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సేలం సత్యనారాయణరెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, నన్నేసాహెబ్, రాజబోయిన సైదులు, చల్లా నాగేశ్వరరావు, ఆదూరి జీవరత్నం, సత్తెనపల్లె నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ జయంతోత్సవాలు..

- 5న పూలే అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఏర్పాటు..
- 11, 14న మహనీయుల జయంతోత్సవాలు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ దాసరి రాజశేఖర్

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్): మహాత్మ జ్యోతిబాపూలే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కలిసివచ్చే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కుల, ప్రజా సంఘాలతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దాసరి రాజశేఖర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్, దాసరి రాజశేఖర్ లు మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకుగాను జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కమిటీని గౌడ, విశ్వబ్రాహ్మణ, ముదిరాజ్, గంగపుత్ర, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కుల, ప్రజా సంఘాలతో ఏప్రిల్ 5న పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటుకు అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా ఏప్రిల్ 11, ఏప్రిల్ 14న ఖమ్మంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మహాత్మ జ్యోతిరావుపూలే ప్రాంగణంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9676807984 ను సంప్రదించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పెరుగు వెంకటరమణ యాదవ్, చేకూరి చైతన్య, కొత్త రాంబాబు, రంజిత్ నాయక్, రెడ్డిబోయిన వరలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి, గన్నోజు గోవిందమ్మ, వీరమల్ల ఊర్మిళ, పాడగంగి రాంబాబు, కమరగిరి హనుమంతరావు, గద్దె వెంకటరామయ్య, కోలా ప్రవీణ్, నేలాల వంశి, సంకినేని వంశీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగ్ జీతాలు చెల్లించాలి

..భూక్యా ప్రసాద్ కుటుంబాన్ని ను ప్రభుత్వం ఆదుకోవాలి
- బి.వెంకటరాజం ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 2 / అక్షరం న్యూస్: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ ట్రాక్టర్ డ్రైవర్ భూక్యా ప్రసాద్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకోడం భాదకరమని పంచాయతీ కార్యదర్శి భూక్యా సురేష్ విధులనుండి తొలగించాలని భుక్యా ప్రసాద్ కు మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందించాలని అతని కుటుంబానికి అండగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు టంగుటూరి నర్సింహారెడ్డి బందెల వెంకటరాజం ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిట్టల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామపంచాయతీ ఘటనపై ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ కు ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులతో కలసి వినతి పత్రం అందజేశారు. అంతకంటే ముందు ప్రశాంతి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భూక్యా ప్రసాద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ భూక్యా ప్రసాద్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని ఆరు రోజులు అవుతున్నా ఇంతవరకు భూక్యా సురేష్ ను విధులనుండి ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. భూక్యా ప్రసాద్ కు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో పెండింగ్ లో ఉన్న జీతాల సమస్య తక్షణమే పరిష్కరించాలని లేని ఎడల తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నిర్వధిక ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి భూక్యా సురేష్ వేదింపులు తాళలేక ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న భూక్యా ప్రసాద్ పరిస్థితి దయనియంగా ఉందని ప్రభుత్వం పంచాయతీ శాఖ వారు దృష్టి సారించాలని లేదంటే గురువారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల ఎంపిడిఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గుగులోత్ రాందాస్ బాణోత్ మంగీలాల్ కాలేపోగు లింగయ్య రాజు మోహన్ కోటేశ్వరరావు నాగేష్ సైదులు దామోదర్ లాలు జేల్యా తదితరులు పాల్గొన్నారు.